RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శుక్రవారం, ఏప్రిల్ 24, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 18 | పేజీలు: 8 | వెల : రూ.1

టార్గెట్లు కాదు.. భద్రతే ముఖ్యం
బ్యాంకులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక ఆదేశాలు

సైబర్ మోసాల కట్టడిపై బ్యాంకులతో హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉన్నతస్థాయి సమావేశం

'జీరో మూల్ అకౌంట్లు' లక్ష్యంగా పనిచేయాలని బ్యాంకులకు ఆదేశం

ప్రజాక్షేత్రంలోకి కేసీఆర్?

27న సంచలన నిర్ణయం?

హైదరాబాద్: రాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇంతకాలం బయటకు రాని మాజీ సీఎం, ప్రతిపక్షనేత కేసీఆర్ ఒక్కసారిగా బయటకు వచ్చి అందరినీ షాక్‌కు గురిచేశారు. అంతటితో ఆగకుండా జగిత్యాలలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు హాజరై ఏకంగా గంటపాటు ప్రసంగించారు. గతంలో వరంగల్‌లో నిర్వహించిన సభలో కేవలం 10 నుంచి 20నిమిషాలలోపే ఆయన ప్రసంగం సాగింది. కానీ, ఈసారి కేసీఆర్ ముందస్తు ప్రణాళిక ప్రకారమే బహిరంగ సభకు హాజరైనట్టు తెలుస్తున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కొలువుదీరి రెండున్నరేండ్లు పూర్తయింది. ఇంతకాలం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ఫాంహౌస్ నుంచే గమనిస్తున్న కేసీఆర్.. తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పార్టీలో చేరిక సందర్భంగా బయటకు రావడంతో పాటే కాంగ్రెస్ పార్టీకి బలమైన సంకేతం పంపారు.

వరుస బహిరంగ సభలు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని గులాబీ పార్టీ ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. జగిత్యాల సభతో వచ్చిన మైలేజీతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కలుసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇంతకాలం ప్రభుత్వానికి సమయం ఇచ్చామని.. ఇక ఊరుకునేది లేదని గులాబీ కేడర్‌ను ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.ఈ క్రమంలోనే పార్టీ బలోపేతం, భవిష్యత్ వ్యూహాలపై దృష్టి సారిస్తూ ఈనెల 27న మధ్యాహ్నం తెలంగాణ భవన్‌లో ముఖ్య సమావేశాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారు. అదే రోజున పార్టీ ఆవిర్భావ దినోత్సవం కావడం, రజతోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమాన్నీ నిర్వహించనున్నారు. దీనికి పార్టీకి చెందిన ముఖ్య నేతలందరినీ ఆహ్వానించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పనిసరిగా హాజరుకావాలని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

కొత్త సభ్యత్వాలు.. పార్టీ బలోపేతం..

పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు గులాబీ బాస్ ఫోకస్ పెట్టారు. దీంతో 27న నిర్వహిస్తున్న భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నది. ముఖ్యంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వాల

(మిగతా 2వ పేజీలో)

భారీ ప్రక్షాళనకు రేవంత్ ప్లాన్

హైదరాబాద్,
ఏప్రిల్ 23, (వాయిస్ టుడే)

రాష్ట్ర పాలనా యంత్రాంగంలో తన మార్క్‌తో భారీ ప్రక్షాళనకు ప్లాన్ చేస్తున్నారట సీఎం రేవంత్ రెడ్డి. సెక్రటేరియట్ నుంచి జిల్లా కలెక్టరేట్ దాకా ఐఏఎస్ ట్రాన్స్‌ఫర్లలో ఉన్న అన్ని చిక్కులకు చెక్ పెట్టే స్కెచ్ వేస్తున్నారట. అడ్మినిస్ట్రేటివ్ రీషఫ్లింగ్‌కు రెడీ అవు తున్నారట. రేవంత్ సరికొత్త కసరత్తు వెనుక మాస్టర్ ప్లాన్ ఏంటి?అధికార యంత్రాంగంలో మార్పులు, చేర్పులపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్. ఇందులో భాగంగా త్వరలోనే భారీగా ఐఏఎస్ ల బదిలీలు చేయబోతున్నారట. ఈసారి ట్రాన్స్‌ఫర్స్ కసరత్తు..ఇప్పటివరకు ఒక లెక్క..ఇక నుంచి మరో లెక్క అన్నట్లు నడుస్తోందట. రెండున్నరేళ్ల కాలంలో ఐదారుసార్లు ఐఏఎస్‌ల బదిలీలు చేసింది రేవంత్ సర్కార్. ఒక్కోసారి..పదుల సంఖ్యలో టాన్స్‌ఫర్లు చేసిన సందర్భాలున్నాయి. జిల్లా కలెక్టర్ల నుంచి మొదలుకుని..సెక్రటేరియట్‌లో ప్రిన్సిపల్, స్పెషల్ సెక్రటరీల వరకు..

(మిగతా 2వ పేజీలో)

కేటీఆర్ కవిత ఫైట్..

హైదరాబాద్, ఏప్రిల్ 23, (వాయిస్ టుడే)

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోసించిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తొమ్మిదిన్నరేళ్లు రాష్ట్రాన్ని పాలించాడు. కొడుకు, కూతురు, అల్లుడు, సడ్డకుని కొడుకు ఇలా సకుటుంబ సపరివార సమేతంగా పాలనలో భాగస్వాములయ్యారు. 2023 ఎన్నికల్లో తెలంగాణ ఓటర్లు కేసీఆర్ పార్టీని తిరస్కరించారు. కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్‌లో కుమ్ములాటలు బయట పడ్డాయి. అధికారంలో ఉన్నప్పటి నుంచే ఆధిపత్య పోరు వార్తలు వచ్చినా నేతలు ఖండించారు. కానీ ఇప్పుడు అన్న చెల్లెలుకు పడడం లేదు.. బావా మరదలికి పడడం లేదు. దీంతో కూతురును ఒంటరి చేసి పార్టీనుంచి మెడలు పట్టి గెంటేసినంత పనిచేశారు. అయినా కూతురు బాపుకు వ్యతిరేకంగా ఎక్కడా మాట్లాడలేదు. అన్నను, బావనే టార్గెట్ చేస్తూ వచ్చింది. కానీ కొత్త పార్టీని లాంచ్ చేయబోతున్న కూతురు ఇప్పుడు బాపును కూడా టార్గెట్ చేసింది. మొత్తానికి అన్న చెల్లెలు గొడవలో చివరకు బాపే బలి అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.కవిత ఇప్పుడు

(మిగతా 2వ పేజీలో)

హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తత..
14 భారత నౌకలు సేఫ్, మరో 14 ఇంకా అక్కడే!

పర్షియన్ గల్ఫ్‌లో మరో 14 నౌకలు ఉన్నట్టు తెలిపిన విదేశాంగ శాఖ

ముంద్రా పోర్టుకు వస్తున్న నౌకపై బుధవారం దాడి చేసిన ఇరాన్

నౌకలపై దాడుల ఘటనపై ఇరాన్‌కు భారత్ తీవ్ర నిరసన

గత శనివారం రెండు భారత నౌకలపై కాల్పులు జరిపిన ఇరాన్

హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, గత కొన్ని వారాల్లో 14 భారత నౌకలు ఆ ప్రాంతం నుంచి సురక్షితంగా బయటపడ్డాయని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. అయితే, మరో 14 నౌకలు ఇంకా పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయని తెలిపింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గురువారం న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో

(మిగతా 2వ పేజీలో)

మరో రంగారెడ్డి జిల్లాగా అనకాపల్లి
::: సీఎం చంద్రబాబు నాయుడు

అనకాపల్లి : రాంబిల్లిలో 6.5 గిగావాట్ల రెన్యూ సోలార్ ఇన్గాట్-వేఫర్ ప్లాంట్కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసారు. తరువాత ముఖ్యమంత్రి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా భారీ పెట్టుబడులతో అభివృద్ధిని ఆకర్షిస్తోంది. పెట్టుబడుల్లో ఈ జిల్లా భారత్లోనే అగ్రస్థానానికి చేరుతుంది. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ సంస్థ 6.5 గిగావాట్ల ఇన్ గాట్ సోలార్ వేఫర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రంగారెడ్డి వెనుకబడిన ప్రాంతం. కానీ ఇప్పుడు ఆ జిల్లానే సంపద కలిగిన ప్రాంతం. విశాఖ సమీపంలోని అనకాపల్లి మరో రంగారెడ్డి జిల్లాగా తయారవుతుందని అన్నారు. కేంద్ర మాజీమంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు ఈ సోలార్ వేఫర్ ప్లాంట్ను ఏర్పాటు చేస్తున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగంలో పెట్టుబడులు పెట్టి దాని కోసం ఆయన ఏపీని ఎంచుకున్నారు. అభివృద్ధి సూచికల్లో విద్యుత్ వినియోగం కూడా ఓ భాగం. ఎంత విద్యుత్ వినియోగిస్తే అంత అభివృద్ధి సాధించినట్టే. అందుకే రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. గత పాలకులు విధ్వంసం చేసిన ఆంధ్రప్రదేశ్ను పునర్నిర్మాణం చేయాలన్న లక్ష్యంతోనే కూటమి ప్రజా ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది. సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెన్యూ ఎనర్జీ వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. రాంబిల్లిలో సౌర ఫలకాలు

(మిగతా 2వ పేజీలో)

తెలంగాణలోని అన్ని పాఠశాలలకు
రేపటి నుంచి
50 రోజులపాటు వేసవి సెలవులు

సెలవులు ప్రకటిస్తూ తెలంగాణ విద్యాశాఖ ఉత్తర్వులు

ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు

జూన్ 12న తిరిగి ప్రారంభంకానున్న పాఠశాలలు

తమిళనాడు, బెంగాల్ లో ముగిసిన పోలింగ్...
రికార్డుస్థాయిలో ఓటింగ్ నమోదు

సాయంత్రం 5 గంటలకే తమిళనాడులో 82.24%, బెంగాల్‌లో 89.93% ఓటింగ్

కన్యాకుమారిలో పడవల్లో డ్యామ్ దాటి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న గిరిజనులు

2021 ఎన్నికల నాటి పోలింగ్ శాతాన్ని అధిగమించిన రెండు రాష్ట్రాలు

డీఎంకే కూటమి 200కు పైగా సీట్లు గెలుస్తుందని ఎండీఎంకే నేత వైగో ధీమా

బెంగాల్‌లో ఇవాళ నమోదైన పోలింగ్ శాతమే

దీనికి నిదర్శనం: ప్రధాని మోదీ

బెంగాల్‌లో నేడు 152 స్థానాల్లో తొలి దశ పోలింగ్

రికార్డు స్థాయిలో పోటెత్తిన ఓటర్లు

మే 4వ తేదీ బెంగాల్ లో మార్పునకు నాది అంటూ మోదీ హర్షం

టీఎంసీకి వ్యతిరేకంగా మహిళలు, యువత పోరాటం ప్రారంభించారని వ్యాఖ్యలు

తమిళనాడు, బెంగాల్‌లో ముగిసిన పోలింగ్...

రికార్డుస్థాయిలో ఓటింగ్ నమోదు

సాయంత్రం 5 గంటలకే తమిళనాడులో 82.24%, బెంగాల్‌లో 89.93% ఓటింగ్

కన్యాకుమారిలో పడవల్లో డ్యామ్‌దాటి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న గిరిజనులు

2021 ఎన్నికల నాటి పోలింగ్ శాతాన్ని అధిగమించిన రెండు రాష్ట్రాలు

డీఎంకే కూటమి 200కు పైగా సీట్లు గెలుస్తుందని ఎండీఎంకే నేత వైగో ధీమా

తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 6 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఇవాళ తమిళనాడులో మొత్తం 234 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ జరగ్గా, పశ్చిమ బెంగాల్ లో 152 స్థానాల్లో తొలి విడత పోలింగ్ నిర్వహించారు. రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ప్రజలు, తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు భారీ ఉత్సాహం ప్రదర్శించారు. ఎన్నికల సంఘం అంచనాల ప్రకారం, సాయంత్రం 5 గంటలకే పశ్చిమ బెంగాల్‌లో 89.93 శాతం, తమిళనాడులో 82.24 శాతం పోలింగ్ నమోదైంది. ఇది 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 82 శాతం, 74 శాతం కంటే గణనీయంగా అధికం కావడం గమనార్హం. ఎన్నికలకు ముందు తీవ్ర వివాదానికి దారితీసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) డ్రైవ్ ప్రభావం ఏమాత్రం కనిపించకపోగా, పోలింగ్ శాతం ఊహించని స్థాయికి చేరడం విశేషం. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ, నామ్ తమిళర్ కట్చి (ఎన్‌టీకే), తమిళగ వెట్రి కళగం (టీవీకే) మధ్య చతుర్ముఖ పోటీ నెలకొంది. చెన్నైలో పోలింగ్ చివరి గంటలో, ఓటర్లు తమ హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. ఏఐఏడీఎంకే అభ్యర్థి డి. జయకుమార్, బీజేపీ నేత ఖుష్బూ సుందర్ వంటి ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకుని, ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ ఎన్నికల్లో కన్యాకుమారి జిల్లాలో ప్రజాస్వామ్య స్ఫూర్తి వెల్లివిరిసింది. రోడ్డు సౌకర్యం లేని మారుమూల కొండ ప్రాంతాలకు చెందిన 'కని' గిరిజన తెగ ప్రజలు, పెచిపారై డ్యామ్‌లో పడవలపై ప్రయాణించి వచ్చి మరీ ఓటు వేశారు. డ్యామ్‌లో నీటిమట్టం ఎక్కువగా ఉండటంతో, జిల్లా యంత్రాంగం లైఫ్ జాకెట్లతో కూడిన మూడు ప్రత్యేక పడవలను ఏర్పాటు చేసి వారిని సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు తరలించింది. మరోవైపు, డీఎంకే కూటమి 200కు పైగా స్థానాల్లో గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని ఎండీఎంకే నేత వైగో ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా, పశ్చిమ బెంగాల్‌లో తొలి విడతలో భాగంగా 16 జిల్లాల పరిధిలోని 152 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉత్తర బెంగాల్‌లోని కూచ్ బెహార్, దార్జిలింగ్, జల్‌పాయ్‌గురి, దక్షిణ బెంగాల్‌లోని ముర్షిదాబాద్, పురులియా, బంకురా వంటి జిల్లాల్లో ఓటర్లు భారీగా తరలివచ్చారు. మిగిలిన 142 నియోజకవర్గాలకు రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుంది. రెండు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు మే 4న చేపట్టి, ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఫలితాలు రెండు రాష్ట్రాల భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

యోగి నాయకత్వంపై బీజేపీ హైకమాండ్ క్లారిటీ

వచ్చే ఏడాది యూపీ అసెంబ్లీ ఎన్నికలు

యోగి నాయకత్వంలోనే ఎన్నికలకు వెళతామన్న నితిన్ నబీన్

ఇప్పటికే మిషన్ 2027 పేరుతో ప్రచారాన్ని ప్రారంభించిన సమాజ్‌వాదీ

వచ్చే ఏడాది జరగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు? అనే ప్రశ్నకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టమైన సమాధానం ఇచ్చారు. యోగి నాయకత్వంలోనే ఎన్నికల రణక్షేత్రంలోకి వెళతామని ఆయన స్పష్టం చేశారు. "యూపీలో యోగి ఆదిత్యనాథే మా ముఖచిత్రం. ప్రస్తుతం ఆయన నాయకత్వంలోనే ప్రభుత్వం నడుస్తోంది. వచ్చే ఎన్నికల్లోనూ ఆయనే మా సారథి" అని అన్నారు. 2017, 2022 విజయాల తర్వాత 2027లో కూడా ఘనవిజయం సాధించి యూపీలో బీజేపీ హ్యాట్రిక్ సృష్టిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు నేరాలకు నిలయంగా ఉన్న యూపీ, ఇప్పుడు ఎక్స్‌ప్రెస్ వేలు, శాంతిభద్రతలు, పారిశ్రామికాభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని పేర్కొన్నారు. మోదీ-యోగి 'డబుల్ ఇంజిన్' సర్కార్ చేసిన పనులే తమకు వచ్చే ఎన్నికల్లో ఓట్లు తెస్తాయని చెప్పారు. మరోవైపు, అఖిలేశ్ యాదవ్ సారథ్యంలోని సమాజ్‌వాదీ పార్టీ ఇప్పటికే 'మిషన్ 2027' పేరుతో ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో బీజేపీ ముందస్తుగానే తన సేనానిని ప్రకటించి వ్యూహాత్మకంగా అడుగు వేసింది.

కేటీఆర్ కవిత ఫైట్..

విమర్శల కంచెను కుటుంబంలోకే మళ్లించినట్టు కనిపిస్తోంది. ఇప్పటివరకు పరోక్షంగా మాత్రమే స్పృశించిన కేసీఆర్‌పై కూడా ఆమె నేరుగా ప్రశ్నలు సంధించడం, ఆమె రాజకీయ పంథాలో స్పష్టమైన మలుపు అని చెప్పొచ్చు.కవిత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి తాజాగా చేసిన వ్యాఖ్యలు కేవలం భావోద్వేగ స్పందనలా కాకుండా, తనకంటూ ప్రత్యేక రాజకీయ గుర్తింపు నిర్మించాలనే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. కేసీఆర్‌ను టార్గెట్ చేయడం ద్వారా, బీఆర్ఎస్‌లోని అధికార కేంద్రాన్ని సవాల్ చేయడానికి కవిత సిద్ధమవుతున్నారనే భావన బలపడుతోంది.గులాబీ బాస్ కేసీఆర్ జగిత్యాల సభలో ప్రజలను తప్పుబట్టడం, ఉద్యమకారులకు స్థానం లేదనడం, మహిళల గౌరవాన్ని ప్రశ్నించడం వంటి అంశాలపై కవిత చేసిన వ్యాఖ్యలు కేసీఆర్ నేతృత్వంపై నేరుగా దెబ్బకొట్టేలా ఉన్నాయి. ఇవి కేవలం అసంతృప్తి వ్యక్తీకరణ కాదు, పార్టీ లోపల ఉన్న అధికార సమీకరణలను మార్చాలనే సంకేతాలుగా కూడా చదవొచ్చు.కేసీఆర్‌ను నేరుగా ఎదుర్కొంటేనే తన రాజకీయ స్థానం స్పష్టమవుతుందని కవిత భావిస్తున్నట్లు కనిపిస్తోంది. కుటుంబ రాజకీయాల్లో ఉన్న బంధం కంటే రాజకీయ స్పష్టత ముఖ్యమని ఆమె నిరూపించాలనుకుంటున్నారన్న అభిప్రాయం ఈ పరిణామాలతో బలపడుతోంది.ఈ పరిణామం బీఆర్ఎస్ అంతర్గత రాజకీయాల్లో పెద్ద మార్పుకు దారితీయొచ్చు. ఒకవేళ కవిత ఈ ధోరణిని కొనసాగిస్తే, ఇది కేవలం వ్యక్తిగత అసమ్మతి కాదు, తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తి నిర్మాణానికి ఆరంభం కావచ్చు.

తెలంగాణ రాష్ట్ర పండుగగా వాసవీ మాత జయంతి... ఉత్తర్వులు జారీ

వాసవీ మాత జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన ప్రభుత్వం

ఏటా వైశాఖ శుక్ల దశమి నాడు అధికారికంగా ఉత్సవాలు

ఈ ఏడాది ఏప్రిల్ 26న జయంతి వేడుకలు నిర్వహణ

అన్ని జిల్లాల్లో వేడుకలు జరపాలని కలెక్టర్లకు ఆదేశాలు

పర్యాటక, సాంస్కృతిక శాఖను నోడల్ ఏజెన్సీగా నియమించిన సర్కార్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీ వాసవీ మాత జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించింది. ఇకపై ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ లాంఛనాలతో ఈ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 26న వాసవీ జయంతి రానుండటంతో, ఆ రోజున ఉత్సవాలు జరపాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు బుధవారం G.O. Ms. No. 67ను జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో వాసవీ మాత జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఉత్సవాల నిర్వహణ బాధ్యతలను యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖకు నోడల్ ఏజెన్సీగా అప్పగించారు. వేడుకలకు అవసరమైన నిధులను ఆ శాఖ బడ్జెట్ నుంచే కేటాయించాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వాసవీ మాత జయంతి ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జరగనున్నాయి.

హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తత..

14 భారత నౌకలు సేఫ్, మరో 14 ఇంకా అక్కడే!

ఈ వివరాలు తెలిపారు. పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో, ప్రపంచ చమురు వాణిజ్యంలో ఐదో వంతు జరిగే హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. కాల్పుల విరమణ ప్రకటించిన కొన్ని గంటల్లోనే, భారత్‌లోని ముంద్రా పోర్టుకు వస్తున్న 'ఎపామినోడాస్' అనే నౌకపై ఇరాన్ దాడి చేసింది. లైబీరియా జెండాతో ఉన్న ఈ నౌకతో పాటు మరో షిప్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్టు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. అంతకుముందు గత శనివారం కూడా, అనుమతి పొందిన రెండు భారత నౌకలపై ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీలోని ఇరాన్ రాయబారి మొహమ్మద్ ఫతాలీని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పిలిపించి మాట్లాడారు. భారత నౌకలపై ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కాల్పులు జరపడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వాణిజ్య నౌకల భద్రతకు భారత్ ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. గతంలో భారత్‌కు వచ్చే నౌకలకు ఇరాన్ సురక్షిత మార్గాన్ని కల్పించిన విషయాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నౌకల రాకపోకలను తిరిగి సులభతరం చేయాలని కోరినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది.

భారీ ప్రక్షాళనకు రేవంత్ ప్లాన్

అందరికీ స్థానం చలనం కల్పించింది. అయితే..ఈ బదిలీల్లో జరిగిన చిన్న తప్పిదాలు... కింది స్థాయి అధికారుల నుంచి..పై స్థాయి అధికారుల వరకు..క్లాషెస్‌కు దారితీసింది.సీనియర్ వర్సెస్ జూనియర్ కోల్డ్ వార్ ఇష్యూ అయింది. గ్రేటరక్ కమిషనర్‌గా ఓ అధికారికి పోస్టింగ్ ఇచ్చిన సర్కార్..ఆయన కింద జోనల్ కమిషనర్‌గా..ఓ సీనియర్ ఐఏఎస్ ఉన్న విషయాన్ని కూడా గుర్తించలేకపోయిందట. దీంతో నొచ్చుకున్న సదరు సీనియర్ ఐఏఎస్ ఇగో హర్ట్ కావడంతో లాంగ్ లీవ్‌లో వెళ్లిపోవడం అప్పట్లో చర్చనీయాంశమైంది.అధికారుల్లో..తాము వేరయా అన్నట్లు..ఐఏఎస్ అధికారులు భావిస్తుంటారు.. వ్యవహరిస్తుంటారు కూడా. ఇలా కన్ఫర్డ్ ఐఏఎస్‌లకు.. ఐఏఎస్‌ల మధ్య కూడా..గతంలో డిసిగ్నేషన్ పంచాయితీతో ఇగో క్లాషెస్ వచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఈ మధ్య కన్ఫర్డ్ ఐఏఎస్‌లలో ఒకరికి స్పెషల్ సెక్రటరీగా పోస్టింగ్ ఇవ్వగా..ఆయనకంటే సీనియర్ ఐఏఎస్ సెక్రటరీగా ఉన్న సందర్భం ఎదురైంది. దీంతో సదరు ఐఏఎస్..వాట్ ఈజ్ దిస్ అంటూ బాగా ఫీల్ కావడంతో..అప్పటికప్పుడు సెక్రటరీని స్పెషల్ సెక్రటరీగా మార్చారట.ఇక టూరిజం శాఖలో అయితే ఇప్పటివరకు అరడజన్ మంది సెక్రటరీలు రావడం..పోవడం ఓ తంతుగా మారిపోయిందట. ఇక ఎన్నిసార్లు బదిలీలు జరిగినా.. హెల్త్ సెక్రటరీ సహా మరికొందరికి ఎందుకోగానీ స్థాన చలనం లేదనే టాక్ సెక్రటేరియట్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇలా..ఒక్కోచోట..ఒక్కో రకంగా..ఐఏఎస్‌ల ట్రాన్స్‌ఫర్లలో జరుగుతున్న పొరపాట్లను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి..వీటన్నింటికి చెక్ పెట్టాలని భావిస్తున్నారట. మరోవైపు తెలంగాణ అధికారులకు కీలక పోస్టింగ్‌లు ఇవ్వడం లేదన్న విమర్శలకు కూడా చెక్ పెట్టాలన్న ఆలోచనలో రేవంత్ అండ్ టీం కసరత్తు చేస్తోందట. మరికొన్ని శాఖల్లో మంత్రులకు, ఐఏఎస్‌ల మధ్య జరుగుతున్న పంచాయతీలకు చెక్ పెట్టేలా షఫ్లింగ్ చేయనున్నారని తెలుస్తోంది.త్వరలో రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల సమూల బదిలీలకు రంగం సిద్ధం చేస్తున్నారన్న టాక్ నడుస్తోంది. కేవలం బదిలీలు అంటే ఒకరిని తీసి మరొకరిని పెట్టడం కాదు..పూర్తిగా ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా కసరత్తు జరుగుతోందని అంటున్నారు. ముఖ్యంగా..సీనియర్, జూనియర్ల కోల్డ్ వార్, కన్ఫర్డ్ ఐఏఎస్, ఐఏఎస్‌ల మధ్య ఇగో క్లాషెస్‌కు ఫుల్ స్టాప్ పెట్టేలా ఎక్సర్ సైజ్ చేస్తోందట సర్కార్.కీలకమైన పోస్టుల కోసం జరుగుతున్న పోటీకి బ్రేక్స్ వేసి..ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి? ఎవరి సీనియారిటీకి ఎక్కడ పోస్టింగ్ ఇవ్వాలనేది ఒక పద్ధతి ప్రకారం జరగాలని రేవంత్ రెడ్డి క్లియర్ కట్ డైరెక్షన్స్ ఇచ్చారట. దీనిలో భాగంగా..రేవంత్ మార్క్ అడ్మినిస్ట్రేటివ్ రీషఫ్లింగ్‌తో న్యూటీమ్ రెడీ అవుతుందని టాక్. ఈ సారి జరిగే ఐఏఎస్‌ల బదిలీల్లో..అధికారుల లాబీయింగ్‌కు చెక్ పెట్టి..ఫెర్మామెన్స్, లాయల్టీ, ఎఫీషియన్సీకి పెద్దపీట వేయనున్నారట. ఇప్పటివరకు పనితీరు బాగా కనబరిచిన అధికారులకు ప్రమోషన్లు ఇవ్వాలన్నది సీఎం ఆలోచన అంటున్నారు. మొత్తానికి రేవంత్ రెడ్డి తన మార్క్ మార్పులతో పర్ఫెక్ట్ టీమ్‌ను సెట్ చేసుకునే పనిలో బిజీగా ఉన్నారట. తన స్పీడ్‌కు అనుగుణంగా..క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులను ఎంపిక చేయనున్నారట. రేవంత్ మార్క్ ఐఏఎస్ టీమ్ ఎలా ఉండనుందనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.

తెలంగాణలోని అన్ని పాఠశాలలకు రేపటి నుంచి 50 రోజులపాటు వేసవి సెలవులు

విద్యార్థులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే వేసవి సెలవుల సందడి తెలంగాణలో మొదలైంది. రేపటి నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, నేడు (ఏప్రిల్ 23) విద్యా సంవత్సరం అధికారికంగా ముగిసింది. రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలన్నీ వేసవి సెలవుల కారణంగా మూతపడనున్నాయి. సమ్మర్ హాలిడేస్ షెడ్యూల్: ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు మొత్తం 50 రోజుల పాటు విద్యార్థులకు సెలవులు ఉండనున్నాయి. జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు జరిగేవి, కానీ ఈ ఏడాది ఎండలు ఇప్పటికే 40 డిగ్రీలు దాటుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ముందస్తుగానే సెలవులు ప్రకటించింది.

టార్గెట్లు కాదు.. భద్రతే ముఖ్యం

బ్యాంకులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక ఆదేశాలు

సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయడంలో బ్యాంకులు కీలకపాత్ర పోషించాలని, 'జీరో మ్యూల్ అకౌంట్లు' లక్ష్యంగా పనిచేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. గురువారం నగరంలోని 45 ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులకు చెందిన 75 మంది సీనియర్ అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల నుంచి దోచుకున్న డబ్బును మళ్లించేందుకు వాడే 'మ్యూల్ అకౌంట్ల'ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఇటీవల హైదరాబాద్ పోలీసులు నిర్వహించిన 'ఆపరేషన్ ఆక్టోపస్'లో భాగంగా మ్యూల్ అకౌంట్లు తెరిచేందుకు కొందరు బ్యాంకు అధికారులు సైబర్ నేరగాళ్లకు సహకరించినట్లు తేలింది. ఈ నేపథ్యంలో సజ్జనార్ బ్యాంకు అధికారులతో నేరుగా మాట్లాడారు. అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్) ఎం. శ్రీనివాసులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ... "బ్యాంకు బ్రాంచ్‌లు కొత్త ఖాతాలు తెరిచే టార్గెట్లపై కాకుండా, పౌరుల భద్రత, సంస్థాగత సమగ్రతపై దృష్టి పెట్టాలి. దీనికోసం 'ట్విన్-ఛాలెంజ్' విధానాన్ని ప్రవేశపెట్టాలి. 'జీరో సైబర్ క్రైమ్ బాధితులు', 'జీరో మ్యూల్ అకౌంట్లు' అనే అంశాలను బ్రాంచ్‌ల పనితీరుకు కొలమానంగా తీసుకోవాలి. ఖాతాల సంఖ్యను పనితీరుకు ప్రామాణికంగా చూడొద్దు" అని సూచించారు. సైబర్ మోసాలకు సంబంధించి తమ సంస్థలో 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటించాలని, బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించి, వారికి జాతీయ హెల్ప్‌లైన్ (1930), సైబర్‌క్రైమ్ పోర్టల్ గురించి తెలియజేయాలని ఆదేశించారు. మోసపూరిత ఖాతాలు తెరవడంలో పాలుపంచుకున్న కేవైసీ వెరిఫైయర్లపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, అలాంటి ఉద్యోగులను బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగం నుంచే బ్లాక్‌లిస్ట్ చేయాలని అన్నారు. 'మ్యూల్ హంటర్' వంటి అధునాతన టెక్నాలజీని ఉపయోగించి మోసాలను గుర్తించాలని సూచించారు. కంబోడియా, వియత్నాం, యూఏఈ వంటి దేశాల నుంచి సైబర్ ముఠాలు పనిచేస్తున్నాయని, అవి భారతీయ మధ్యవర్తుల ద్వారా బ్యాంకు అధికారులతో కుమ్మక్కై మ్యూల్ అకౌంట్లను తెరిచి, నిధులను తరలిస్తున్నాయని సజ్జనార్ వివరించారు. ఈ నెట్‌వర్క్‌లను ఛేదించడంలో బ్యాంకుల సహకారం అత్యంత కీలకమని ఆయన తెలిపారు.

ప్రజాక్షేత్రంలోకి కేసీఆర్?

పునరుద్ధరణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చిస్తారని టాక్. మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ కేడర్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలి? సభ్యత్వ నమోదు ప్రక్రియను ఏ విధంగా వేగవంతం చేయాలి? అనే విషయాలపై దిశానిర్దేశం చేయనున్నారు. జిల్లా, మండల స్థాయిలోనూ పార్టీ నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరించడం, నాయకత్వాన్ని చురుకుగా మార్చడం వంటి అంశాలు ఎజెండాలో ఉండనున్నట్టు తెలుస్తున్నది. కొత్త సభ్యులను ఆకర్షించడం, యువతను పార్టీలోకి తీసుకురావడం, గ్రామస్థాయి వరకు పార్టీ విస్తరణ జరగాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించే దిశగా కేసీఆర్ దిశానిర్దేశం చేస్తారని తెలుస్తున్నది. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని టాక్. అందులో భాగంగానే అన్ని జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహించాలని ప్రణాళికలు చేస్తున్నట్టు తెలిసింది. ఈ సభల ద్వారా పార్టీ శక్తిని ప్రదర్శించడంతో పాటు ప్రజలతో నేరుగా మమేకం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సమాచారం. ఈ బహిరంగ సభలు పార్టీకి మళ్లీ ఉత్సాహాన్ని నింపే అవకాశమున్నదని నేతలు భావిస్తున్నారు.

మరో రంగారెడ్డి జిల్లాగా అనకాపల్లి

తయారవుతాయి. విద్యుత్ సంస్కరణల్ని ప్రారంభించింది మేమే. ఆ ఫలితాలు అందరికీ అందుతున్నాయి. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే నిలబెట్టుకుంటున్నామని అన్నారు. 2019-24లో పీపీఏలు రద్దు చేసి, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ వ్యవస్థ ధ్వంసం అయ్యింది. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనం కట్టాల్సి వచ్చింది. ప్రజలపై వేల కోట్ల రూపాయల భారాన్ని గత పాలకులు వేసి ట్రూ ఆప్ ఛార్జీలు వసూలు చేశారు. ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 5.95 లక్షల కోట్లు ఈ రంగంలో పెట్టుబడులు వచ్చాయి. 90 గిగావాట్ల మేర ప్రతిపాదనలు, ఎంఓయూలు సిద్ధమై పోయాయి. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తోంది. గ్రీన్ ఈవీ వాహనాలు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాం. ఆర్టీసీ కూడా 1,050 బస్సులు తీసుకువస్తోంది. రాష్ట్రంలో 5 వేల ఛార్జింగ్ స్టేషన్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబోతున్నామనపి అన్నారు.

నారీ శక్తికి వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న ఈ నాయకులకు రాబోయే రోజుల్లో తెలంగాణ సమాజం తగిన బుద్ధి చెబుతుంది

సికింద్రాబాద్, ఏప్రిల్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు గండికొట్టినా, మహిళా లోకానికి అన్యాయం చేయాలని చూసినా కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలతో పాటు వారి మిత్రపక్షాల నాయకులు స్టాలిన్, అసదుద్దీన్ ఓవైసీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌లు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హెచ్చరించారు. రాజకీయ లబ్ధి కోసం మహిళా రిజర్వేషన్లను, డీలిమిటేషన్ ప్రక్రియను అడ్డుకుంటూ తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న ఈ నేతలందరూ ప్రజలకు జవాబుదారీగా బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కాంగ్రెస్ నేతలు వ్యతిరేకించినందుకు గాను, మహిళల హక్కులను కాపాడాలని బిజెపి ఆధ్వర్యంలో మహిళలు గురువారం దోమలగూడ ఏవీ కళాశాల వద్ద నుండి, దోమలగూడ మీదుగా ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వరకు మహిళా ఆగ్రహ యాత్ర చేపట్టారు. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు, డా.కే లక్ష్మణ్, ఈటెల రాజేందర్ లు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... నారీ శక్తికి వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న ఈ నాయకులకు రాబోయే రోజుల్లో తెలంగాణ సమాజం తగిన బుద్ధి చెబుతుందని ఉద్ఘాటించారు.

కేంద్ర ప్రభుత్వం దేశాభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం ఏ నిర్ణయం తీసుకున్నా, ఏ చట్టం తెచ్చినా కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేడు ఆచరణ సాధ్యం కాని మాటలతో తెలంగాణ ప్రజలను, ముఖ్యంగా మహిళలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ మాదిరిగానే రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నా, చేతలు మాత్రం గడప దాటడం లేదని ఎద్దేవా చేశారు. రేపు డీలిమిటేషన్ ప్రక్రియలో తెలంగాణకు గానీ, మహిళలకు గానీ అన్యాయం జరిగితే దానికి కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఏకమై అడ్డుకోవడం వారి మహిళా వ్యతిరేక వైఖరికి నిదర్శనమన్నారు. ఈ అప్రజాస్వామిక ధోరణిని పల్లె పల్లెనా ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా సర్పంచులు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు మరియు మహిళా సంఘాలు ఏకమై కాంగ్రెస్ కపట బుద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మహిళా హక్కుల కోసం పెద్ద ఎత్తున గళమెత్తాలని కిషన్ రెడ్డి కోరారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహిళా రిజర్వేషన్ల ఆవశ్యకతను గుర్తించినప్పటికీ, దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తూ మహిళా లోకానికి ద్రోహం చేసిందని విమర్శించారు. ఏప్రిల్ 17వ తేదీని దేశ చరిత్రలో మహిళా లోకానికి జరిగిన అవమానకరమైన 'చీకటి రోజు'గా ఆయన అభివర్ణించారు. ఎవ్వరికి కూడా అన్యాయం జరగకుండా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొస్తే.. ఆ బిల్లును అడ్డుకుని, కాంగ్రెస్ నేతలు పార్లమెంట్ లోపల, బయట సంబరాలు చేసుకోవడం వారి మహిళా వ్యతిరేక వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. నేడు బీసీ జనాభా గణన గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్, గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఆ పని చేయలేదని నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం మాత్రమే బీసీల ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. మహిళలను రాజకీయంగా, సామాజికంగా వెనక్కి నెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ కుట్రలను నారీలోకం గమనిస్తోందన్నారు. కేవలం మహిళలకే కాకుండా, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు గండికొడుతూ కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాన్ని ప్రజలంతా తిప్పికొట్టాలని, మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా అందరూ ఏకం కావాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

శస్త్ర చికిత్స అవసరం లేకుండా నొప్పి తగ్గించే మార్గం నీడిల్ థెరపితో మాత్రమే సాధ్యం

ఎలాంటి శస్త్ర చికిత్సలు, వైద్య పరీక్షలు లేకుండా కేవలం నీడిల్ థెరపితో .. ఒకే సిటింగ్‌లో మోకాళ్ళ నొప్పులను, తగ్గిస్తున్నామని, అరిగిన మోకాళ్ళను సైతం నయం చేస్తున్నట్లు డాక్టర్ పోసాని పెయిన్ క్లినిక్ వైద్య నిపుణులు డాక్టర్ పార్థసారధి పోసాని తెలిపారు. మోకాళ్ళ నొప్పులతో కార్పొరేట్ ఆసుపత్రులకు వెళితే వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు చేసి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని, శస్త్ర చికిత్స అవసరం లేకుండా నొప్పి తగ్గించే మార్గం నీడిల్ థెరపితో మాత్రమే సాధ్యం అని ఆయన సవాల్ విసిరారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయా వివరాలు వెల్లడించారు. నీడిల్ థెరపి చేయించుకుని కొద్దిపాటి ఆహార మార్పులు చేసుకుని తిరిగి ఆరోగ్యంగా జీవనం కొనసాగించవచ్చని డాక్టర్ పార్థసారధి పోసాని తెలిపారు.

ఘనంగా ప్రగతి నగర్‌లో సీనియర్ దంపతుల స్వర్ణ వివాహ వేడుకలు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 23(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ప్రగతి నగర్‌కు చెందిన సీనియర్ సిటిజన్ దంపతులు రామ కోటేశ్వర్ -- భాగ్యలక్ష్మీ వారి 50వ వివాహ వార్షికోత్సవం మరియు రామ కోటేశ్వర్ 75వ జన్మదినం సందర్భంగా నిర్వహించిన వేడుకలో పాల్గొని, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ.... ఈ దంపతుల దాంపత్య జీవితం మరెన్నో సంవత్సరాలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు

కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 23(వాయిస్ టుడే): 291,,293,294,295 డివిజన్ లోని, షాపూర్ నగర్,సూరారం,గండిమైసమ్మ, బౌరంపేట డివిజన్లలో యువ నాయకులు కాంగ్రెస్ పార్టీ లితెలంగాణ ప్రోటోకాల్ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి తమ ఫౌండేషన్ బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు చలివేంద్రాలు వారి ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటు చేశారు.వేసవికాలం కావడంతో ప్రజలు త్రాగడానికి రోడ్డున వెళ్ళే ప్రజలకి దాహం తీర్చే విధంగా చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బికేఆర్ ఫౌండేషన్ సభ్యులు, బెంబిడి హనుమంత్ రెడ్డి,దర్శన్ యాదవ్, నరసింహ రెడ్డి,మహేందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,బొబ్బల నరసింహ రెడ్డి, గజానంద్,మహేష్,కార్తీక్ రెడ్డి, బాబన్ నదీం,విక్రాంత్,అరుణ్ రెడ్డి, గంటశివారెడ్డి, రమేష్, జగదీష్, జగన్, తిరుపతి రెడ్డి, బొంగునూరి భరత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,మరియు తదితరులు పాల్గొన్నారు.



గంగను భూమికి తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన త్యాగం సేవాభావానికి నిత్యస్ఫూర్తి

బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 23(వాయిస్ టుడే) : భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని జగద్గిరిగుట్టలో నిర్వహించిన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మానవాళి సంరక్షణకై గంగను భూవిపైకి తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన త్యాగం సేవాభావానికి నిత్యస్ఫూర్తి అని, భగీరథుడి సంకల్పం మన పనిలో అసాధ్యం కానిది ఏది లేదనే విషయాన్ని తెలియజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షులు సుదర్శన్ సాగర్, వైస్ చైర్మన్ రాములు సాగర్, ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్ భీమయ్య సాగర్, మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కొండయ్య సాగర్, రామకృష్ణ సాగర్, బాబు గౌడ్, పాపులు గౌడ్, విటల్, దాను, మల్లేష్ గౌడ్, శశిధర్ ముదిరాజ్, ప్రభాకర్, మెట్ల శీను, గోపాల్, మహేందర్, నాని, ముంతాజ్, అంజి, భూపతి రెడ్డి, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుండి వినతులను స్వీకరించిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 23(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని వారి నివాసంలో నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక ప్రజలు పలు సమస్యలపై కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం మరియు అంతర్గత రోడ్లు, డ్రైనేజీ మరియు మంచి నీటి సరఫరా, కాలనీలలో వీధి దీపాలు (స్ట్రీట్ లైట్స్) వంటి ఇతర సమస్యలపై వారిని కలిసి వినతి పత్రాలను అందించారు వారు తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి కొన్నిటిని తక్షణమే పరిష్కరించారు అదేవిధంగా జగద్గిరిగుట్టకు చెందిన కాంగ్రెస్ నాయకుడు శ్రావణ్ నూతన కారు కొనుగోలు చేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆ నూతన కారు ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ల అధ్యక్ష కార్యదర్శులు మరియు సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి వైపు మరో అడుగు... పాపిరెడ్డి నగర్‌కు కొత్త రూపు!

పాపిరెడ్డి నగర్‌లో భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శంకుస్థాపనకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ రాక!

కూకట్ పల్లి; ఏప్రిల్ 23(వాయిస్ టుడే) : శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి నగర్‌లో అభివృద్ధి పనులు మరింత వేగం అందుకుంటున్నాయి. రోడ్ నంబర్ 1 మరియు రోడ్ నంబర్ 2, బి-బ్లాక్ ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. సంబంధిత శాఖల అధికారులు కూడా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయ్యాక ఈ రెండు రోడ్లపై సీసు రోడ్లు నిర్మించినట్లయితే, పాపిరెడ్డి నగర్‌లో దాదాపు 99% అభివృద్ధి పనులు పూర్తయినట్టే. ఈ ఘనత అరికెపూడి గాంధీ కే దక్కుతుందని తెలిపారు. ఇలాంటి అభివృద్ధి దృష్టి కలిగిన నాయకుడు తమ ప్రాంతానికి దొరకడం ప్రజల అదృష్టమని ఆయన అన్నారు. ఈ నెల 24న సమయం: ఉదయం 9:30 గంటలక స్థలం: పాపిరెడ్డి నగర్, రోడ్ నం.1 & 2, బి-బ్లాక్ పాపిరెడ్డి నగర్ బస్తీ వాసులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మీడియా కమిటీ సభ్యులు

కూకట్‌పల్లి : ఏప్రిల్ 23(వాయిస్ టుడే): మేడ్చల్ జిల్లా మీడియా కమిటీ సభ్యులు గురువారం జిల్లా కలెక్టర్ మనో చౌదరి గారిని కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లను మంజూరు చేయాలని వారు కోరారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ జీవో నిబంధనల మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ తప్పనిసరిగా అక్రిడిటేషన్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా జర్నలిస్టులను గుర్తించాలని మీడియా కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మోతే వెంకట్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, రామారావు రవి, సునీల్, ప్రసాద్, భూపాల్, రాజేష్ రెడ్డి, యూసుఫ్ దిన్, అబుద్ స్వామి, జిల్లా పౌర సంబంధాల అధికారి స్వర్ణలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా జనుముల ప్రశాంత్ ముదిరాజ్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ (23 వాయిస్ టుడే): విద్యానగర్ లోని అర్. కృష్ణయ్య రాజ్యసభ సభ్యులు నేషనల్ బీసీ అధ్యక్షులు వారి నివాసం దగ్గర జరిగిన సమావేశంలో జనుముల ప్రశాంత్ ముదిరాజ్ ని తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది కాగా అర్.కృష్ణయ్య కి వినతి పత్రం అందజేసి యువతకు విద్యార్థులకు అండగా నిలబడి ఉండాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వినోద్,వంశీ,వెంకట్,శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్‌ను యజమానికి అప్పగించిన ట్రాఫిక్ పోలీసులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): బేగంపేట్-- తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది నిజాయితీకి నిదర్శనంగా నిలిచారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి యజమానికి తిరిగి అప్పగించారు. పోలీసుల వివరాల ప్రకారం... నాచారం మల్లాపూర్‌కు చెందిన చైతన్య అనే వ్యక్తి ఏప్రిల్ 23న మధ్యాహ్నం బ్రూక్ బాండ్ సిగ్నల్ వద్ద తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సీటీఓ జంక్షన్ వద్ద మొబైల్ ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకుని, అనంతరం యజమానికి సురక్షితంగా అప్పగించారు. ఈ ఘటనలో పీసీ-5527 తోట సురేష్, హెచ్‌జీ-8155 మునీందర్ కుమార్ చిత్తశుద్ధితో పనిచేసి మొబైల్‌ను గుర్తించడం ప్రశంసనీయం. వారి విధి పట్ల నిబద్ధతను తిరుమలగిరి ట్రాఫిక్ ఏసిపి జి. శంకర్ రాజు అభినందించారు.నిజాయితీగా పనిచేసినందుకు తోట సురేష్‌ను సత్కరించినట్లు ఆయన తెలిపారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
శుక్రవారం 24 ఏప్రిల్ 2026

ఓల్డ్ బోయినిపల్లిలో చెట్ల తొలగింపు... కేబుల్ సమస్యకు పరిష్కారం...

సికింద్రాబాద్, ఏప్రిల్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ పరిధిలో ఎల్‌బీ నగర్ కాలనీలో చెట్ల వల్ల ఏర్పడిన ఇబ్బందులకు అధికారులు పరిష్కారం చూపించారు. అంగన్‌వాడి స్కూల్ సర్కిల్ వద్ద కొన్ని చెట్లు ఇండ్లపైకి వాలి, విద్యుత్ కేబుల్ వైర్ల కు ఆటంకం కలిగిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీ పెద్దల విజ్ఞప్తి మేరకు జీహెచ్ఎంసీ హార్టికల్చర్ విభాగం అధికారులను సంప్రదించగా, వారు వెంటనే స్పందించి ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించారు. దీంతో విద్యుత్ సరఫరాకు ఆటంకం తొలగి, ప్రమాదం నివారించబడింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, రవికుమార్ గౌడ్, రమేష్, శేఖర్, హర్జీత్ సింగ్‌తో పాటు కాలనీ పెద్దలు అశోక్, శ్రీధర్, శంకర్ పాల్గొన్నారు. హార్టికల్చర్ సూపర్వైజర్ గణేశ్ మరియు సిబ్బంది పనులు చేపట్టారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు స్థానికులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈఎస్ఐ రాష్ట్ర కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

నాచారం (వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘానికి చెందిన ఈఎస్ఐ రాష్ట్ర కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించబడి, అన్ని పదవులు ఏకగ్రీవంగా భర్తీ అయ్యాయి. గత వారం విడుదలైన నోటిఫికేషన్ మేరకు ఎన్నికల ప్రక్రియను చేపట్టగా, రిటర్నింగ్ ఆఫీసర్‌గా సీనియర్ వైద్యులు, మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేష్ బాబు నామినేషన్లు స్వీకరించి ఎన్నికలను నిర్వహించారు. బుధవారం ఎన్నికల ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ యు. ఆదిత్య, కోశాధికారిగా డాక్టర్ గోలి విజయ్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ దుర్గా పద్మజా, డాక్టర్ లోకేష్, జీసీ సభ్యులుగా డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ రవి, ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా డాక్టర్ రాచన్న తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. అలాగే వైద్యుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఈఎస్ఐసీ పరిధిలో రాష్ట్ర ఈఎస్ఐపై జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొంటామని, సీనియర్ వైద్యుడిని ఈఎస్ఐ డైరెక్టర్‌గా నియమించేలా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో సహకరించిన వైద్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా చించోడు అభిమన్య రెడ్డి జన్మదిన వేడుకలు

జడ్చర్ల ఏప్రిల్ 23 : రాజాపూర్ మండల్ చక్కంపేట వాస్తవ్యులైన చించోడు అభిమాన రెడ్డి జన్మదిన సందర్భంగా మండల్ ఫతేపూర్ మైసమ్మ ఆలయ సన్నిధిలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మైసమ్మ దేవాలయంలో ముక్కులు చెల్లించుకొని అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి, జడ్చర్ల మాజీ కౌన్సిలర్ లు రాజాపూర్ మండల మాజీ సర్పంచులు మరియు సభ్యులు నవాబు పేట్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎం నరసింహులు , మాజీ సర్పంచ్లు, గోపాల్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు, మేడే శీను, రఘు, అభిమన్యు యువసేన సభ్యులు యూత్ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అభిమాన్య రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

వాసవి మాత జయంతిని ప్రభుత్వ పండగల నిర్వహించడం అభినందనీయం

డప్పుర్ సంగమేష్

ఝరాసంగం ఏప్రిల్ 23 (వాయిస్ టుడే) : ఆర్యవైశ్య కుల దైవమైన వాసవి మాత జయంతిని ప్రభుత్వ పండగల అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ కొల్లూర్ గ్రామ అధ్యక్షులు డప్పుర్ సంగమేష్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వాసవి మాత త్యాగశీలి అని, ఆమె యొక్క త్యాగాన్ని భావి తరాల వారికి తెలియజెప్పడం కోసం గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి జయంతిని ప్రభుత్వ పండగల నిర్వహించే విధంగా జీవో విడుదల చేయడం గొప్ప విషయం అన్నారు.

కేంద్రంలో గో సేవా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

27న 'గో గౌరవ ఆహ్వాన్ అభియాన్'

హైదరాబాద్, ఏప్రిల్ 22: గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గోవుల సంరక్షణ చేపట్టాలని, దేశంలో గోవధను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న 'గో గౌరవ ఆహ్వాన్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్, గోవత్స ఫౌండేషన్ అధ్యక్షుడు మురళీ మనోహర్ పల్లోడ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఛైర్మన్ జస్మత్ పటేల్, గోవత్స ఫౌండేషన్ అధ్యక్షుడు మురళీ మనోహర్ పల్లోడ్ మాట్లాడుతూ.. 'గౌ' సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్' కింద, గోమాతకు రాష్ట్రమాత, రాష్ట్ర ఆరాధ్య రాజ్యాంగ హోదా కల్పించాలని కోరారు. కేంద్రంలో గో సేవా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఒక ఏకీకృత కేంద్ర చట్టాన్ని రూపొందించాలని కోరుతూ 27న సోమవారం నాడు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల గవర్నర్లకు, ముఖ్యమంత్రులకు వినతిపత్రాన్ని సమర్పించనున్నట్లు వారు తెలిపారు. ఈ ప్రచారం ఏ రాజకీయ పార్టీకి, సంస్థకు, కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, ఇది గోమాత సేవ, రక్షణ, గౌరవానికి అంకితమైనదని వారు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత ప్రభుత్వాలు 65 ఏళ్లలో కూడా సాధించలేని చారిత్రాత్మక కార్యాలు సాధించబడ్డాయని జస్మత్ పటేల్ అన్నారు. ఇది మోదీ యొక్క అచంచలమైన దేశభక్తి, ఉక్కు సంకల్పం, అద్భుతమైన సామర్థ్యం వల్లే సాధ్యమైందని తెలిపారు. అయోధ్యలో శ్రీరాముని ఆలయం, కాశీ విశ్వనాథ ఆలయ నిర్మాణం, కాశీ విశ్వనాథ ఆలయ పునరుద్ధరణ, జమ్మూ కాశ్మీర్ ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం పట్ల ప్రధానికి ఉన్న సంకల్పానికి సనాతనులందరూ తలవంచుతారని అన్నారు. భారతీయ ఆవు మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి సజీవ చిహ్నం. ఆవుకు రక్షణ లేనంత కాలం, మన సాంస్కృతిక సమగ్రత అసంపూర్ణంగానే మిగిలిపోతుందని పేర్కొన్నారు. భారతదేశ ఆధ్యాత్మిక తేజస్సును పునరుజ్జీవింపజేసినట్లే, కేంద్ర చట్టం ద్వారా ఆవుకు రక్షణ, జాతీయ గౌరవం కల్పించడం ద్వారా భారతదేశ సాంస్కృతిక పునరుజ్జీవనం అనే ఈ గొప్ప త్యాగాన్ని ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి చేయగలరనే నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు. సరిహద్దుల గుండా జరిగే అక్రమ రవాణా, క్రూరమైన వధ, వీధుల్లోని ఆవుల దుస్థితి చూసి ప్రతి సనాతన భారతీయుడి హృదయం విలపిస్తోందన్నారు. ప్రధాని పనితీరు ఎల్లప్పుడూ నిశ్చయాత్మకంగా, ఫలితాత్మకంగా ఉంటుంది, అందుకే యావత్ దేశం ప్రధాని వైపు ఆశతో చూస్తోందన్నారు. ప్రధాని నాయకత్వంలో ప్రతి భారతీయుడు ప్రతిజ్ఞ చేసిన రాజ్యాంగ గౌరవం, అచంచలమైన రక్షణ, సరైన సేవ ఆవుకు లభిస్తాయని దేశానికి పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. పశువులు కేవలం విశ్వాసానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, అవి భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని సిపి మురళీ మనోహర్ పల్లోడ్ అన్నారు. ప్రధానమంత్రి ఆత్మనిర్భర భారత్ కల ఎప్పుడైతే పూర్తిగా సాకారమవుతుందో అప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుందని అన్నారు. ఆహార ప్రదాతలైన రైతులు, రసాయన ఎరువులు విషచక్రం నుండి విముక్తి పొంది. గోవుల ఆధారిత సహజ వ్యవసాయాన్ని స్వీకరిస్తారని అన్నారు. ఇది నేల సారవంతాన్ని పునరుద్ధరించడమే కాకుండా, ప్రతి భారతీయునికి సాత్విక ఆహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యకరమైన, వ్యాధి రహిత భారతదేశానికి మార్గం

సుగమం చేస్తుందన్నారు. బలమైన నాయకత్వంలో.పశువుల సంరక్షణ, దేశ ఆహార భద్రతకు, గ్రామీణ శ్రేయస్సుకు కొత్త దిశను అందిస్తుందన్నారు. రిదేష్ జాగీర్దార్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 'గౌ' సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్' కింద ఏప్రిల్ 27న 5 వేల మండల కార్యాలయాల్లో వినతిపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ 'గౌ సమ్మాన్' ఆహ్వాన్ అభియాన్' కింద, దేశంలోని సుమారు 780 జిల్లాల్లోని ప్రతి జిల్లా కేంద్రంలో ముగ్గురు సాధువులు, ముగ్గురు గోవుల ప్రేమికులు పాల్గొని, ఆయా జిల్లాలోని ఇతర గోవుల ప్రేమికులు.. సాధువులు, గోరక్షకులతో అనుసంధానం చేస్తారని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం ఏ సంస్థ, సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడదని పేర్కొన్నారు. ప్రధాన పోషకురాలు వేద లక్షణ గౌ మాత అధ్యక్షుడు నంది బాబా (వృషభ)కు ఇది అంకితం చేయబడుతుందన్నారు. ప్రచార కార్యక్రమంలో ఏ సాధువు, మహంత్, నాయకుడు, నటుడు, కార్యకర్త యొక్క ఫోటో, పోస్టర్, బ్యానర్, హోర్డింగు ఏర్పాటు చేయరని తెలిపారు. కార్యక్రమంలో తరుణ్ మెహతా, బద్రివిశాల్ లోయా, బాల స్వామి బండారి, కె. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఖ్యాతి విశ్వ వ్యాప్తం

కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు చారిత్రాత్మకం

కక్షపూరితంగా కమిషన్లు,విచారణలు

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ,వాయిస్ టుడే:ఐ కేసీఆర్ కీర్తిని ఎవరూ తగ్గించలేరని,ఆయన ఖ్యాతి విశ్వ వ్యాప్తమైందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,మాజీ శాసనసభ్యులు,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం హనుమకొండ ఎస్వీ కన్వెన్షన్ హాల్ లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపంచంలోనే గొప్ప సాగు,తాగు నీటి ప్రాజెక్ట్ అని దాస్యం పేర్కొన్నారు. కాంగ్రెస్ కుట్రపూరితంగా కేసీఆర్ ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తోందని,కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ వేసి కేసీఆర్ ని తప్పుగా చూపాలని ప్రయత్నించారని అన్నారు. అయితే గౌరవ హైకోర్టు నిన్న ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని తెలిపారు. నాడు కేసీఆర్ నీళ్లు, నిధులు,నియామకాల కోసం పోరాడి కొట్లాడి సాధించిన తెలంగాణను 9 ఏండ్లలో బంగారు తెలంగాణగా తీర్చారని దాస్యం వినయ్ భాస్కర్ గుర్తు చేశారు. మా కార్యకర్తలను,నాయకులను కేసుల పాలుచేస్తున్నారని..అయితే కేసులకు అదరం,బెదరమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల తరపున పోరాడుతామని,చిల్లర గాళ్ళ చిల్లర మాటలకు 'ఈట్ కా జవాబ్ పత్తర్ సే' ఇస్తామని హెచ్చరించారు.

కక్షపూరితంగా కమిషన్లు,విచారణలు..

మా నాయకులు కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు లపై కక్షపూరితంగా కమిషన్లు,విచారణల పేరుతో ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని వినయ్ భాస్కర్ ఆరోపించారు. కేసులు,కొట్లాటలు మాకు కొత్త కాదని,మాకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉందని అన్నారు. ప్రజల తరపున బాధ్యతగల ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని వినయ్ భాస్కర్ తెలిపారు. ఈ సమావేశంలో కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,కార్పొరేటర్లు చెన్నం మధు,సోదా కిరణ్,సంకు నర్సింగ రావు,ఇమ్మడి లోహిత రాజు,బొంగు అశోక్,మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్,నాయకులు సుధాకర్ రెడ్డి,పులి రజినీకాంత్,రామ్మూర్తి,చిన్న, దూలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుంది

ఆర్టీసీ కార్మికులకు త్వరలో శుభవార్త

ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 23: దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుందని, ఆర్టీసీ కార్మికులు త్వరలోనే శుభవార్త వింటారని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి అన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో టి.జి.ఎస్.ఆర్.టి.సి ఐ.ఎన్.టి.యు.సి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆర్.డి.చంద్ర శేఖర్, వై.నాగన్న గౌడ్, ఆర్టీసీ స్టాఫ్ ఉ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గొడిశాల అబ్రహంలతో కలిసి మొగుళ్ల రాజిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె బాట పట్టడం బాధకరమన్నారు. ఐ.ఎన్.టి.యు.సి తరపున సమ్మెకు మద్దతు తెలపడంతో పాటు నిరసన కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటున్నామని తెలిపారు. ఐ.ఎన్.టి.యు.సి అనుబంధ సంస్థలు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డితో పాటు ఆర్టీసీ ఎండి వై.నాగి రెడ్డిని కలిసి కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేశామని తెలిపారు. అయితే ఆర్టీసీ జెఏసి ప్రతిపాదించిన 32 డిమాండ్లలో 29 డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంతో పాటు కార్మిక సంఘాల పునరుద్ధరణ అంశాలపై విశ్లేషించేందుకు సమయం కోరుతుందని చెప్పారు. గత బి.ఆర్.ఎస్ హాయంలో ఆర్.టి. సి కార్మికులు 55 రోజులు సమ్మె చేస్తే వారిని పట్టించుకున్న పాపాన పోలేదని, ఇప్పుడు హరీష్ రావు పాటు బి.ఆర్.ఎస్ నేతలు కార్మికులపై కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో ఆర్.టి.సి విలీన ప్రక్రియ ఆలస్యం అయిన ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు అందిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడగానే పెండింగ్ ఉన్న 2017 పి.ఆర్.సి క్లియర్ చేశామని, పెండింగ్ డిఎలు లేకుండా క్లియర్ చేశామన్నారు. 2013 పెండింగ్ బాండ్స్ క్లియర్ చేయడంతో పాటు రూ.1205 కోట్లు ఉన్న పిఎఫ్ బకాయిలను రూ.600 కోట్లకు తగ్గించామని తెలిపారు. అలాగే రూ.690 కోట్లు ఉన్న సిసిఎస్ బకాయిలను రూ.300 కోట్లకు తగ్గించామన్నారు. ఇవే కాకుండా నెల వారిగా పిఎఫ్, సిసిఎస్ కి రూ.75 కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. ఉద్యోగులపై పని భారం పడకుండా ఉండడానికి 4538 ఉద్యోగాల నియామకాలు భర్తీ త్వరలోనే పూర్తవుతుందని, సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న 1134 కారుణ్య నియామకాలు చేపట్టామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో వివిధ కారణాలతో శాశ్వతంగా సర్వీసు నుండి రిమూవ్ అయిన వారిలో ఇప్పటి వరకు దాదాపు 250 మందికి తిరిగి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఆర్.టి.సి విలీన ప్రక్రియలో ఆలస్యం జరిగినా, అప్పాయింట్ డేట్ ప్రకటించాలని, యూనియన్లకు పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్.డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం సక్సెస్ కావడంలో ఆర్.టి.సి కార్మికుల పాత్ర చాలా కీలకమైందన్నారు. గొడిశాల అబ్రహం, వై.నాగన్న గౌడ్ మాట్లాడుతూ ఆర్.టి.సిలో ఉద్యోగులపై పనిభారం తగ్గించడంతో పాటు తార్నాక ఆర్.టి.సి ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్.డబ్లు.యు నాయకులు ఎర్రోళ్ల జయ, అఫీజ్ ఖాన్, సురేందర్, వేణుగోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

కాజీపేట, సోమిడి, దర్గా ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు

దోచుకున్న ప్రతి పైసాను తిరిగి రాబట్టే చర్యలు తీసుకుంటాం

పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

కాజీపేట,వాయిస్ టుడే:లి నియోజకవర్గ అభివృద్ధి దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని,ముఖ్యంగా కాజీపేట ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. కాజీపేటలో హజ్ చైర్మన్ ఖుస్రూ పాషా నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నో ఏళ్లుగా కాజీపేట ప్రజలు పలు ప్రాథమిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని,తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యలను దశలవారీగా పరిష్కరించామని తెలిపారు. ముఖ్యంగా దర్గా రైల్వే ట్రాక్ పక్కన ఉన్న దారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఒక ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు.

కాజీపేట,సోమిడి,దర్గా ప్రాంతాలు ఇప్పటికీ గ్రామీణ వాతావరణంలోనే ఉన్నాయని..అందుకే ఆ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నామని వివరించారు. తనపై మరియు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీలపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. గత పది సంవత్సరాలలో ఎన్ని నిధులు తెచ్చారో..తాను ఎమ్మెల్యేగా అయ్యాక ఎంత అభివృద్ధి నిధులు తీసుకొచ్చానో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రాంతం పేరు,మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీలపై విమర్శలు గుప్పిస్తూ,ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలేక విమర్శలకే పరిమితమయ్యాయని అన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో అవినీతి జరిగిందని,కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. కాజీపేటలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. శ్మశానవాటికకు రహదారి నిర్మాణం కోసం స్థానిక పెద్దలు,ఖుస్రూ పాషాతో కలిసి కేవలం 10 రోజుల్లో పనులు ప్రారంభించేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే సుమారు రూ.15 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గత పదేళ్లలో వచ్చిన నిధుల కంటే తమ ప్రభుత్వం రెట్టింపు నిధులు తీసుకువచ్చిందని స్పష్టం చేశారు. కాజీపేట దర్గా రోడ్డును హైవే ప్రమాణాలతో అభివృద్ధి చేశామని పేర్కొన్న ఎమ్మెల్యే బస్టాండ్,డివిజన్ పేర్లతో గతంలో జరిగిన అవినీతిని ప్రజలు గుర్తించాలన్నారు. వరంగల్ జిల్లాలో ఆర్టీసీ వ్యవస్థను ప్రైవేటీకరణ చేసినవారే ఇప్పుడు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించిన ఎమ్మెల్యే గతంలో జరిగిన అవినీతిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల సొమ్మును దోచుకున్న ప్రతి పైసాను తిరిగి రాబట్టే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు కాజీపేట దర్గా ప్రాంతాన్ని పట్టించుకోని వారు ఇప్పుడు విమర్శలు చేయడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని,ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.

ఇష్టపడి చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారు

ప్రధానోపాధ్యాయులు శేషు

విద్యార్థుల ప్రతిభను అభినందించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు

ప్రభుత్వ మోడల్ హైస్కూల్లో ఘనంగా వార్షిక వీడ్కోలు

నాగార్జునసాగర్ ఏప్రిల్ 23 వాయిస్ టుడే : పైలాన్ కాలనీలోని ప్రభుత్వ మోడల్ హైస్కూల్లో గురువారము విద్యా సంవత్సరం చివరి రోజు సందర్భంగా "వార్షిక వీడ్కోలు మరియు తల్లిదండ్రులతో ముఖాముఖి" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మోడల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శేషు పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు అన్నారు ఇష్టపడి చదివినప్పుడే ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు.తల్లిదండ్రులు సైతం పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, బోధనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జీవితాన్ని మార్చే శక్తి చదువుతోనే సాధ్యం

విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) వంటి ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి గన్నవరం బాయ్స్ హై స్కూల్ ప్రాంగణంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు . మాజీ సర్పంచ్ పాలడుగు వెంకట వరప్రసాద్ (నాని) సహకారంతో విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారు. బైపిసి విభాగంలో రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం సాధించిన కేసరపల్లి చెందిన మోట్రు మౌనికకు రూ.25,000 బహుమతి అందించారు. కూచిపూడి ఐశ్వర్యకు రూ.10,000, ఎంపీసీ టాపర్ ఈలప్రోలు దివ్యకు రూ.10,000, జూనియర్ ఎంపీసీ టాపర్ సగ్గుర్తి మౌనికకు రూ.5,000 చొప్పున ప్రోత్సాహకాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ కృషి, పట్టుదలతోనే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. చదువు జీవితం మార్చే శక్తి అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. కేసరపల్లిలో నిరుద్యోగ యువతకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై శిక్షణ అందించమన్నామని, దీని ద్వారా మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని వివరించారు. అలాగే పరిశ్రమల ద్వారా స్థానికులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సి డాక్ సెంటర్ ను గన్నవరానికి తీసుకురావడానికి ప్రయత్నాలు తుది దశ కు చేరుకున్నాయని వెల్లడించారు. పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను ఎమ్మెల్యే అభినందించారు. గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీల, ఉప విద్యాశాఖ అధికారి (గుడివాడ డివిజన్) కొండా రవికుమార్, ఎంఈవో - 2 కమలకుమారి, ఎస్.ఎం.సి చైర్మన్ సుచరిత, గన్నవరం ఏయంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, వైస్ ఎంపీపీ కొమ్ముూరాజు సుధీర్, మాజీ సర్పంచ్ పాలడుగు వెంకట వరప్రసాద్ (నాని), మాజీ ఏయంసి చైర్మన్ కోటగిరి వరప్రసాద్, మాజీ ఎంపీపీ తులిమిల్లి ఝాన్సీ, బోడపాటి రవి, బోయపాటి మురళీ కృష్ణ, మద్దినేని వెంకటేశ్వరరావు, మేడేపల్లి రమ, కొసరాజు సాయిరాం, అన్నే హరికృష్ణ, యనమదల సతీష్, అంకెం రామారావు, చిమటా రవివర్మ, మల్లారెడ్డి కిషోర్, కంభంపాటి కృష్ణ కిషోర్, కంచర్ల సూర్య, కూడారపు వెంకట కృష్ణ, కాగితాల నాగరాజు, మణిమాల వెంకట అప్పారావు, చిట్టినేని జోజి, సూరిబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పెదఅవుటపల్లి జడ్పీ హైస్కూల్‌లో కొత్త తరగతి గదుల ప్రారంభం

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): ఉంగుటూరు మండలం పెదవుటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తగా నిర్మించిన అదనపు తరగతి గదులను ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. ఈ గదులను దాత వేగె లక్ష్మి శ్రీనివాసరావు రూ.31.16 లక్షలతో నిర్మించి పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితేనే జీవితంలో మంచి స్థాయికి చేరుకుంటారని అన్నారు. చదువుకునే సమయంలో సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలను సరిగ్గా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు చెప్పారు. ఈ పాఠశాలలో చదివిన చాలా మంది మంచి స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. పాఠశాలకు సహాయం చేసిన దాతను అభినందించిన ఎమ్మెల్యే, మరింత మంది ఇలాగే ముందుకు రావాలని కోరారు. అలాగే కేసరపల్లి సచివాలయం-2లో హెచ్‌సీఎల్ ఫౌండేషన్ సహకారంతో త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షణ కేంద్రం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండల ఎంపీడీవో సత్యకుమార్, మండల తహశీల్దార్ విమలాకుమారి, ఉప విద్యాశాఖ అధికారి కొండా రవికుమార్, గన్నవరం ఏయంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర, కొండేటి వెంకటేశ్వరరావు, మున్నా రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్, ఆళ్ల చిరంజీవి మల్లికార్జునరావు, ఆళ్ల హనోక్, రాజబోయిన శివాజీ, మేడేపల్లి రమ, తుమ్మల లత, యార్లగడ్డ విజయ్ బాబు, వేగే సూర్య నారాయణ, బాజీ, కొసరాజు సాయి, కాసర్నేని రంగబాబు, అన్నే హరికృష్ణ, మరీదు శ్రీధర్, యార్లగడ్డ అజయ్ శేఖర్, అట్లూరి రామ్ కిరణ్, యర్రగుంట్ల వినోద్, పొట్లూరి భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్లో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను సన్మానించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల... ఏప్రిల్ 23(వాయిస్ టుడే) షాబాద్ మండల కేంద్రంలోని మోడల్ ఇంటర్మీడియట్ లో అత్యధిక ప్రతిభను కనబరిచిన విద్యార్థులను సన్మానించిన కలే యాదయ్య.ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను సన్మానించడం చాలా ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా మీ అందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.ఈ రోజు సన్మానం పొందుతున్న ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణం. మీ విజయం మీ కుటుంబానికి మాత్రమే కాదు, మన సమాజానికి కూడా ప్రేరణ. ముఖ్యంగా అమ్మాయిలు విద్యలో ముందుకు రావడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరం. ప్రభుత్వం కూడా విద్యార్థుల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తోంది. మీరు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలకు చేరాలని కోరుకుంటున్నాను.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకు సాగితే మీరు ఏ లక్ష్యాన్నైనా సాధించగలరు. మీరు భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజినీర్లు, అధికారులు అవుతూ దేశానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను. మీ అందరికీ మరోసారి అభినందనలు తెలియజేస్తూ, మీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆశిస్తున్న నని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

"గుడిసెల నుంచి గౌరవప్రదమైన ఇళ్ల వరకు -- ఇదే సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం."

:- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల...ఏప్రిల్ 23(వాయిస్ టుడే)చేవెళ్ల మండలం ఖానాపూర్ గ్రామం, షాబాద్ మండలంలోని తిమ్మారెడ్డి గూడ, కొమరబండ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన స్థానిక శాసనసభ్యుడు కాలే యాదయ్య. ఈ సందర్భంగా కాలే యాదయ్య మాట్లాడుతూ... నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు... అది ఒక కుటుంబానికి భద్రత, గౌరవం, భవిష్యత్తుకు పునాది".పేద ప్రజలు గుడిసెల్లో జీవించడం నుంచి బయటపడి, సొంత ఇల్లు కలను సాకారం చేసుకోవడం ఈ ప్రభుత్వ సంకల్పం అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడం మా లక్ష్యం. ప్రతి పేద కుటుంబం సంతోషంగా, భద్రంగా జీవించాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ ఇళ్లతో మీ జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని, మీ కుటుంబాలు ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి సాధించాలి. మీ ఆశీర్వాదాలతో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి మేము కట్టుబడి ఉన్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
VOICE OF PRAJALU
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
శుక్రవారం 24 ఏప్రిల్ 2026

ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో హరితహారం

నాగార్జునసాగర్ ఏప్రిల్, 23 (వాయిస్ టుడే): నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ ఎస్ పి ఎఫ్ హరితహారం కార్యక్రమాన్ని గురువారంనిర్వహించినట్లు జెన్కో సాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్లు ప్రతాప్ నాయుడు, శ్రీనివాస్ రావులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డిఐజి మాధవరావు ఉత్తర్వుల మేరకు నాగార్జునసాగర్ ఎస్ పి ఎఫ్ యూనిట్ అసిస్టెంట్ కమాండెంట్ విజయభాస్కరరావు ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పైలాన్ కాలనీలోని జెన్కో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం, జెన్కో ఎస్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం, సాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం, అసిస్టెంట్ కమాండెంట్ కార్యాలయ పరిసరాలలో మొక్కలను నాటినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జెన్కో సీఈ మంగేష్ కుమార్ మరియు ఎస్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మాపూర్ పాఠశాలల్లో బడిబాట విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు, బహుమతులు

ఝరాసంగం ఏప్రిల్23 (వాయిస్ టుడే) : రాయికోడ్ మండలంలోని ధర్మాపూర్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేసి, హాజరు శాతం ఎక్కువగా ఉన్న వారికి గురువులు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి. నర్సింలు., ప్రధానోపాధ్యాయుల. శ్వేత కాంప్లెక్స్.హెడ్స్టార్ కె. నాగేశ్, రాయికోడ్ ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్, సర్పంచ్ రమాదేవి, పాండురంగ రెడ్డి, అంగన్వాడీ టీచర్ మంజుల, శాంతయ్య, సీఆర్పీ రాజు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

– జడ్జి దుర్గం గణేశ్

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్-23 వాయిస్ టుడే : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. గురువారం మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలని, చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పలు గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. ఇటీవల కాట్నపల్లి ఇటుక బట్టీలో కుక్కల దాడిలో బాలిక మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఇటుక బట్టీ యజమానులు కార్మికుల కుటుంబాలకు రక్షణ కల్పించాలని, కుక్కలు బారిన పడకుండా ఇటుక బట్టీల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇటుక బట్టీలో మృతి చెందిన బాలిక కుటుంబానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం తో పాటు ఇరవై ఐదు కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ఉపాధ్యక్షుడు ఆవుల శివ కృష్ణ, న్యాయవాదులు బోయిని భూమయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, వడ్లకొండ రవి కిరణ్, సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్, ఎంపీవో మౌనిక , గ్రామ కార్యదర్శి రమేష్, జీపీవో దివ్య, ఉప సర్పంచ్ దాసరిరాయమల్లు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన అత్నూర్ సర్పంచ్ అర్చన యాదవురావు పాటిల్

ఝరాసంగం ఏప్రిల్23 (వాయిస్ టుడే) : న్యాల్కల్ మండలం అత్నూర్ గ్రామ రాజకీయాల్లో కీలక మార్పు చోటుచేసుకుంది. అత్నూర్ గ్రామ ఇండిపెండెంట్ సర్పంచ్ అర్చన యాదవురావు పాటిల్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎంపీ సమక్షంలో చేరికల.గురువారం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో, న్యాల్కల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి సమక్షంలో అర్చన పాటిల్ కాంగ్రెస్ కండువా దారించారు.ఈ సందర్భంగా అత్నూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రఫీయొద్దీన్ పటేల్, యూత్ అధ్యక్షుడు కలీమ్ పటేల్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. సర్పంచ్‌తో పాటు గ్రామానికి చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో రసూల్ పటేల్, ఎజాస్ పటేల్, జమీర్ పటేల్, అశోక్ పటేల్, మహమ్మద్ ముస్తఫా సాబ్, అబ్దుల్ రహిమాన్, వీర రెడ్డి, వాజీద్ పటేల్, జహంగీర్ సాబ్, నర్సప్ప, వజ్జన్న, యూసుఫ్ మియా, నవీన్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ ప్రతిపాదన రద్దుకై
ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాదయాత్ర

హుజురాబాద్ ఏప్రిల్ 23 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ రక్షణ కోసం డంపింగ్ యార్డ్ రద్దు డిమాండ్‌తో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర గురువారం రోజు సాయంత్రం పోతిరెడ్డిపేట (పోచమ్మ గుడి) వద్ద ప్రారంభమై ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. ఈ పాదయాత్ర పోతిరెడ్డిపేట నుండి ప్రారంభమై వెంకట్రావుపల్లి, సిరిసపల్లి, గణేశ్ నగర్, సిరిసపల్లి క్రాస్ రోడ్ మార్గంగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగనుంది. పాదయాత్రలో గ్రామ గ్రామాన ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటూ, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మహిళలు, యువత, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ,“హుజురాబాద్ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టే ఏ నిర్ణయాన్నీ అంగీకరించము. డంపింగ్ యార్డ్ రద్దు వరకు మా పోరాటం ఆగదు” అని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డ్ కారణంగా భూముల విలువలు తగ్గిపోవడం, కాలుష్యం పెరగడం, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాదయాత్ర ద్వారా ప్రజల గళాన్ని ప్రభుత్వానికి బలంగా వినిపించడమే లక్ష్యమని తెలిపారు. పాదయాత్రలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేర్చడమే ఆది శీనన్న లక్ష్యం: చైర్మన్ పుల్కం రాజు

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ఏప్రిల్ 23 (వాయిస్ టుడే); వేములవాడ పట్టణం 12 వ వార్డ్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవం లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తో వేములవాడ మున్సిపాలిటీ లో ఇప్పటి వరకు 484 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు కాగా రానున్న రోజులలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు రామతీర్థపు కృష్ణవేణి హరీష్, తుమ్ మధు, కొక్కుల బాలకృష్ణ, హౌసింగ్ ఏఈ సౌజన్య, వార్డ్ ఆఫీసర్ రొండి వెంకటేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఏ ఏం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్

పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏ ఏం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్

బోయినపల్లి ఏప్రిల్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ మాజీ డి సి ఎం ఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎల్లేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్ట పడి పండించిన పంట దళారులకు విక్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యూసుఫ్ మొయినుద్దీన్,ఎంపీడీవో జయశీల,సొసైటీ ప్రత్యేక అధికారి గౌస్,వ్యవసాయ అధికారి ప్రణీత, ఆర్ ఐ మనోజ్ కుమార్ ,సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, వేసిరెడ్డి దుర్గారెడ్డి,నాయకులు కొప్పుల నగేష్,అక్కనపల్లి ఉపేందర్,ఏమిరెడ్డి సురేందర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్ లు ,నాయకులు ఉన్నారు.

తడగొండ శ్రీవెంకటేశ్వర ఆలయంలో భగవద్గీత శ్లోకాల గడియారం అందజేసిన భక్తులు

బోయినపల్లి ఏప్రిల్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) : బోయినపల్లి మండలం తడబండలు బండారి మహేందర్, విలాసాగర్ వెంకటేష్, రంగు నరేష్, సావనపల్లి అనిల్, చీలివేరి నాగరాజు ఐదుగురు కలిసి ప్రతి గంటకు భగవద్గీత శ్లోకాలతో సమయం తెలిపే పరికరాన్ని కొనుగోలు చేశారు. ఈ పరికరం తడగొండ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వాముల సమక్షంలో అందజేశారు. స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా వారి కుటుంబాలపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు బుర్ర రాజు,గోగురి చంద్రారెడ్డి,ఉయ్యాల బాలరాజు,బొడ్డు రమేష్,బుర్ర కనకయ్య,ముద్దాల రమేష్ పాల్గొన్నారు.

శుక్రవారం రోజున రుద్రంగి పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

వేములవాడ, ఏప్రిల్ 23 (వాయిస్ టుడే); రుద్రంగి మండల కేంద్రం లో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి నేడు (శుక్రవారం) శంఖుస్థాపన చేయనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. దీనికి సంబంధించిన ఏర్పాట్ల ను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ గురువారం పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ శ్రీనివాసులు, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ రమేష్, ఎస్సై లు మోతీరాం, రమేష్, యాదగిరి, పోలీస్ హౌసింగ్ బోర్డు ఏఈ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

సంయుక్త గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జమ్మికుంట ఏప్రిల్ 23 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో రైతుల సౌకర్యం ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం మద్దతు ధరకు నేరుగా కేంద్రంలోనే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు సూచించారు. రైతులు నాణ్యమైన ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకు వచ్చి ఈ కొనుగోలు కేంద్రం ద్వారా సరైన గిట్టుబాటు ధరను పొందాలని కోరారు. తెలంగాణా రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ ద్వార వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల వెంకటేష్, ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ , పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ తిరుమల మాట్లాడుతూ రైతులు మీరు పండించిన వరి ధాన్యమును గ్రామాల్లో తక్కువ ధరలకు అమ్మి నష్టపోకుండా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు గ్రేడ్ -- ఏ రకానికి ధర 2,389/- కు అమ్ముకోగలరు. రైతులకు అందుబాటులో త్రాగునీటి సౌకర్యం, అన్నీ సౌకర్యాలు కల్పించడం జరిగినది కావున రైతులు నేరుగా ఐకెపి మీ యొక్క ధాన్యమును అమ్ముకోగలరు, ఎండలు ఎక్కువగా ఉన్నందున అధికారులకు సూచనలిస్తూ రైతులకు బార్డాన్ సంచులు తీసుకోగలరు, అందుబాటులో ఉంచుతూ కాంటాలు తొందరగా అయ్యే విధముగా చూసుకోవాలి అన్నారు. అకాల వర్షం వచ్చినప్పుడు రైతులకు టార్పలిన్స్ ఇవ్వవలెను, తేమ సాకుతో మిల్లుల వద్ద కోతలు, తరుగు పెట్టినచో వెంటనే మా దృష్టికి తీసుకవస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమములో గ్రామ కార్యదర్శి అంజిరెడ్డి, ఆదిత్య రాజు, గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల వెంకటేష్, ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్, వార్డు సభ్యులు పసరగుండ శ్రీనివాస్, సింగవేణ చంద్రమౌళి, తాళ్లపల్లి ఆంజనేయులు, ఐకెపి పద్మ, సిసి పరమేశ్వరి, వివో ఏ ప్రియాంక, వి ఓ ఏ స్వప్న, వివో ఏ రమ, ప్రెసిడెంట్ మరియు రెండు హమాలి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

- గ్రామంలో నూతన శోభను తీసుకొచ్చిన కళ్యాణ వేడుక..
- ఘనంగా శ్రీ భక్తఆంజనేయ స్వామి చతుర్థ వార్షికోత్సవం..
- మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దాతలు.
- సాయంత్రం ఊరేగింపు,పల్లకి సేవతో ముగిసిన ఉత్సవాలు..

జమ్మికుంట ఏప్రిల్ 23 (వాయిస్ టుడే): జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామి చతుర్థ వార్షిక ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజున సీతారాముల కళ్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా నిర్వహించారు. వేద మంత్రాల నడుమ ఉత్సవమూర్తులను ఉదయాన్నే అలంకరించి అయ్యవార్లు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిక మీదికి తీసుకొచ్చి బాజా,బజంత్రీలతో స్వామి వారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు,పుస్తే మట్టెలు పిన్నింటి మౌనిక-రామారావు,కోలాటి విజయ-నర్సింగరావు దంపతులు అందజేశారు. కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం మహోత్సవం జరిగింది.

మహా అన్నదానం ఏర్పాటు..

కళ్యాణం అనంతరం గ్రామ ప్రజలకు,భక్తులకు,హనుమాన్ దీక్షా పరులకు కోదాటి నిఖిత-వెంకటేశ్వర్ రావు,కొలాటి విజయ-నర్సింగారావు కుటుంబాలు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సివిల్ ఇంజినీర్స్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

కరీంనగర్, ఏప్రిల్ 23(వాయిస్ టుడే): నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్లో కరీంనగర్ కన్సల్టెంట్ సివిల్ ఇంజినీర్స్ కరీంనగర్ సెంటర్ 2025-2027 నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెక్రటరీ జనరల్ ఆడెపు కాశీరాం హాజరై ఎన్నికైన కార్యవర్గంచే ప్రమాణస్వీకారం చె యించారు. చైర్మన్గా నల్ల లక్ష్మయ్య,సెక్రటరీగా సబ్బని శ్రీనివాస్,కొశాధికారిగా కోమటి వేణు మాధవ్,సభ్యులుగా భీమనాథుని రంజిత్ కుమార్, ప్రశాంత్,శ్రవణ్,రాజగోపాల్, సహకార్యదర్శిగా అనిల్,సహ కొ శాధికారిగా ప్రమోద్,వైస్ చైర్మన్ గా అన్వర్,ఎల్ రాజు,జి. వి కిషన్, జగన్నాణయ్. స్మరణ్,ముఖ్య సలహాదారులుగా పాక పవనకృష్ణ, కోల అన్నారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్, వరంగల్,సిద్దిపేట,పెద్దపల్లి,నల్గొండ, జగిత్యాల, సిరిసిల్ల, మెట్పల్లి, కోరుట్ల ఇంజనీర్లు పాల్గొన్నారు.

రైతుకు అండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం

ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్, ఏప్రిల్ 23(వాయిస్ టుడే): రైతులకు ఎల్లప్పుడూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పండించిన ధాన్యం అమ్ముకోవడానికి గతంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్,ఫకీర్ పేట్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి రైతులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అనేక ఇబ్బందులు పెట్టారని తప్ప, తాలు పేరు మీద అనేక ఇబ్బందులు పెట్టారని నరేందర్ రెడ్డి అన్నారు. రైతును రాజును చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గత ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పుల ఖజానా అప్పజెప్పినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుకు అండగా నిలవడం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు, ఏప్రిల్ 23 (వాయిస్ టుడే): చొప్పదండి నియోజక వర్గం రామడుగు మండలంలోని కొక్కేర కుంట, దత్తోజీ పేట,లక్ష్మీపూర్, గోపాలరావుపేట్,రాం చంద్రాపూర్, రామడుగు కొరటపల్లి,షానగర్,వెదిర గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకెపి మరియు ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యంప్రారంభించారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతోత్సవ వేడుకలకు ఆహ్వానం

కరీంనగర్, ఏప్రిల్ 23(వాయిస్ టుడే): ఈనెల 26వ తేదీన ఆదివారం రోజున కరీంనగర్లో జరిగే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతోత్సవ వేడుకలకు హాజరుకావాలని ట్రస్టు కమిటీ మాజీమంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ను వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి వారికి జయంతి ఉత్సవ ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వాసవి ట్రస్ట్ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్ ,ట్రస్టు సభ్యులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

ఆర్టిసి ఉద్యోగుల న్యాయ బద్ధ డిమాండ్లను బేషరతుగా నెరవేర్చాలి

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సునీల్ రావు

కరీంనగర్,ఏప్రిల్ 23(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ జేఏసి చేపట్టిన సమ్మెకు మద్దతుగా కరీంనగర్ లో ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులతో కలిసి ఆందోళనకు దిగారు.ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. బకాయి ఉన్న వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసి కార్మికులను మభ్య పెట్టి ఎన్నో రకాల హామీలను ఇచ్చి చివరికి కార్మికుల పట్ల చిన్న చూపు చూడటం చాలా దుర్మార్గం అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను పట్టించుకొక పోవడం లేదని ధ్వజమెత్తారు. గతంలో ఇచ్చిన హామీల ప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పీఆర్సీని వెంటనే ప్రకటించాలన్నారు.ఆర్టీసీని బలోపేతం చేసేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు కొత్త బస్సులను కోనుగోలు చేయాలన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ అద్దెబస్సులను నడుపుతూ కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని వెంటనే నడిపిస్తున్న అద్దె బస్సులను తగ్గించాలన్నారు.ఆర్టీసి సంస్థలో ఉద్యోగ అవకాశాలను కల్పించి నూతన రిక్రూట్ మెంట్ చేపట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసే వారికి మద్దతు తెలిపి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీస్కోవాలన్నారు.గుర్తింపు పొందిన కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలా చూడాలని యూనియన్లను వెంటనే ప్రారంబించాలన్నారు. యూనియన్ల ద్వారానే వారి సమస్యలు పరిష్కారం అవుతాయి కాబట్టి యూనియన్లతో ప్రభుత్వం చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వెంటనే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి ఆర్టీసీ ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలన్నారు.ఆర్టీసీ సంస్థలో కాంట్రాక్టు పద్ధతిలో ఎంతో కాలంగా పని చేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించేలా ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు.ఆర్టీసీ జేఏసి ప్రభుత్వం ముందు ఉంచిన 32 న్యాయమైన డిమాండ్లపై కార్మిక సంఘాలతో సానుకూలంగా చర్చలు జరిపి వాటిని నెరవేర్చే దిశగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్మికుల డిమాండ్ల ను లెక్క చేయకుండా పోలీసుల సాయంతో బస్సులు నడిపేందుకు ప్రయత్నించడం చాలా దుర్మార్గమైన చర్య అని మండి పడ్డారు.30 శాతం ఫిట్ మెంట్ తగ్గకుండా 2021 వేతన సవరణలను వెంటనే చేపట్టి ఆర్టీసీ జేఏసి కార్మికులు తీస్కున్న సమ్మెను విరమింప చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మంది ప్రయాణికులను ప్రభుత్వం ఇబ్బంది పెట్టొద్దని డిమాండ్ చేశారు.

కెసిఆర్ కప్ సెమీఫైనల్‌కు చేరిన బోయినపల్లి జట్టు

బోయినపల్లి ఏప్రిల్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుండగా బోయినపల్లి జట్టు సెమి ఫైనల్ కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో బోయినపల్లి ఎల్లారెడ్డిపేట జట్టు కనపడగా ఏల్లారెడ్డిపేట మొదట బ్యాటింగ్ చేసి 74 పరుగులు చేయగా బోయినపల్లి జట్టు 5 వికెట్ల తేడాతో గెలుపొంది సెమీస్ కు దూసుకెళ్లింది.మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య చేతుల మీదుగా జంగం ప్రశాంత్ అందుకున్నారు.ఈ సందర్భంగా బోయినపల్లి జట్టును బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య,బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్ ,మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య లు శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 23 (వాయిస్ టుడే); జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేట పాఠశాలలో 'ప్రపంచ పుస్తక దినోత్సవం' వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణం లో నిర్వహించారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం, పుస్తకాల ప్రాముఖ్యతను తెలియజేయడమే లక్ష్యంగా పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. పాఠశాల ప్రాంగణం లో ఏర్పాటు చేసిన భారీ పుస్తక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఇందులో కథల పుస్తకాలు, విజ్ఞాన కోశాలు, ప్రముఖుల జీవిత చరిత్రలు, వైజ్ఞానిక గ్రంథాలను ప్రదర్శించారు. విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. 'అందరూ చదవాలి - అందరూ ఎదగాలి' అనే నినాదం తో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఒక గంట పాటు సామూహిక పఠన కార్యక్రమం చేపట్టారు.?ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమల మనోహర చారి మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగం లో పుస్తకాలతో స్నేహం చేయడం వల్ల ఏకాగ్రత, సృజనాత్మకత పెరుగుతాయి. ప్రతి విద్యార్థి రోజుకు కనీసం ఒక గంట పుస్తక పఠనానికి కేటాయించాలి," అని సూచించారు. తెలుగు ఉపాధ్యాయులు అజ్మీర భీక్కు నాయక్ నర్రా అంజన్ రెడ్డి న్యాత రమేష్ ఆధ్వర్యం లో విద్యార్థు లకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలి మృతదేహం చెరువులో లభ్యం

బోయినపల్లి ఏప్రిల్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) : బోయినపల్లి మండలం కొరెం గ్రామానికి చెందిన రొమాల మల్లవ్వ భర్త బక్కయ్య, వయస్సు 70 సంవత్సరాలు, కొంతకాలంగా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసింది. ఆమె తేదీ 20.04.2026న సుమారు 12:00 గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని కుమారుడు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గల్లంతైన వ్యక్తి కోసం గాలిస్తుండగా, గురువారం ఉదయం 6 గంటలకు కొరెం చెరువు పరిధిలో ఒక మహిళ మృతదేహం కనిపించింది. పరిశీలించగా అది గల్లంతైన రొమాల మల్లవ్వదేనని గుర్తించాము. మానసిక స్థితి బాగోలేక చెరువులో పడి మరణించి ఉండవచ్చని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు బోయిన్‌పల్లి ఎస్సై రమాకాంత్ తెలిపారు.

రాష్ట్రస్థాయి చదరంగం క్రీడా పోటీలకు ఎంపికైన జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు

కరీంనగర్, ఏప్రిల్ 23(వాయిస్ టుడే): పెద్దపల్లి అమర్చంద్ కళ్యాణమండపంలో ఈనెల 22న నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 7 మరియు అండర్ 11 చదరంగం పోటీలలో కరీంనగర్ చెందిన జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు అండర్ 7 బాలికల విభాగంలో ఎం సాన్విత,కే అద్వైత,ఎన్ సాన్విత, బాలుర విభాగంలో శ్రీ హన్సిత్,కే శ్రేయాన్స్,ఏ శ్రేయన్స్,అండర్ 11 బాలికల విభాగంలో ఎస్ నేహిత,జి తన్విలక్ష్మీ నందిని,అండర్ 11 బాలుర విభాగంలో ఎన్ అశ్విన్, జటిన్ సిద్ధార్థ,సహర్ష్,రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.ఎంపికైన క్రీడాకారులను జ్యోతి నగర్ లోని జీనియస్ చెస్ అకాడమీలో వ్యవస్థాపక అధ్యక్షులు కంకటి కనకయ్య అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్,జీనియస్ చెస్ అకాడమీ కో డైరెక్టర్ కంకటి సుజన్ కుమార్,కరీంనగర్ డిస్ట్రిక్ట్ డెమొక్రటిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు అకాడమీ కోచ్ లు అభిరామ్, రేవిక్,స్వాతి,శ్రీనిజ,చదరంగం క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
శుక్రవారం 24 ఏప్రిల్ 2026

నెరవేరిన ఆర్యవైశ్యుల చిరకాల వాంఛ

అన్ని కులాల, మతాల పండుగలను గౌరవించడం కాంగ్రెస్ పార్టీ విధానం: వైద్యుల అంజన్ కుమార్

కరీంనగర్, ఏప్రిల్ 23(వాయిస్ టుడే): వాసవి మాత జయంతికి రాష్ట్ర పండుగ హోదా కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల వైశ్య సోదరులు కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద సంబరాలు జరుపుకున్నారు.ఏటా వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున శ్రీ వాసవి మాత జయంతిని అధికారిక రాష్ట్ర పండుగగా జరపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయడంతో పాటు ఏప్రిల్ 26న అన్ని జిల్లాల్లో ఘనంగా వేడుకలు జరపాలని ఇచ్చిన పిలుపుతో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత ఆదేశాల మేరకు నగరంలోని టవర్ సర్కిల్ వద్ద కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు సిరిపురం మనోజ్ కుమార్,కంకణాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు వ్యాపారులకు మిఠాయిలు తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి కన్న కృష్ణ,కంకణాల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఏటా వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అధికారికంగా వాసవి మాత జయంతి వేడుకలు నిర్వహిస్తారని ఈ సంవత్సరం ఏప్రిల్ 26,2026న రాష్ట్ర పండుగగా జరుపుకుంటామనిముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేయడం ఆనందం కలిగించిందని,ఆర్య వైశ్య సోదరుల చిరకాల వాంఛను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేర్చింది.అన్ని కులాలు,పండుగలను గౌరవించడం కాంగ్రెస్ పార్టీ విధానం.వాసవి మాత ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కన్న కృష్ణ,కాంగ్రెస్ నాయకులు కటకం వెంకట రమణ,నార్ల కార్తీక్,ముక్క భాస్కర్, ఎలగందుల మునీందర్,పోకల లక్ష్మీనారాయణ,చందా లక్ష్మీనారాయణ, పైడా రవి,దేవి శెట్టి రమేష్,మడుపు మోహన్,కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,సరిళ్ళ ప్రసాద్, బడిశెట్టి భూమయ్య,చిట్టిమల్ల శ్రీనివాస్, వైశ్య సోదరులు,తాటి పెళ్లి సతీష్ బాబు, అక్కినపల్లి నాగరాజు,ఏవీఎం మధు, భూపతి శ్రీనివాస్,బొల్లం సంతోష్,గజ్జల వెంకటేష్,అందే శంకర్,కోటి పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయండి

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, ఏప్రిల్ 23(వాయిస్ టుడే)::కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో పదవులు పొందిన వారంతా పార్టీ బలోపేతానికి గట్టిగా కృషి చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో పార్టీ జిల్లా కమిటీలో పదవులు దక్కించుకున్న మానకొండూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు పాటుపడాలని, పార్టీపరంగా నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో తప్పకుండా భాగస్వాములు కావాలన్నారు.అదే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గురించి క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని,వాటి గురించి వివరించడం ద్వారా ప్రజలకు మేలు చేకూర్చాలన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని చెప్పారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు.అంతకు ముందు ఆయన ప్రధాన కార్యదర్శులు ముస్కు ఉపేందర్ రెడ్డి, దావు సంపత్ రెడ్డితోపాటు అధికార ప్రతినిధి అలువాల కోటి,కార్యదర్శులు గొంటి సంతోష్, కనకం కుమార్,పొట్ట శ్రీనివాస్ యాదవ్,గట్టు తిరుపతిగౌడ్, కార్యవర్గ సభ్యులు బొల్లి శంకరయ్య, గొడిశాలరాజకొమురయ్య,రొంటాల లక్ష్మారెడ్డి,గొట్టె జమదగ్నిలను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్, శంకరపట్నం, ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్,గోపగోని బస్వయ్యగౌడ్,కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి,మోరపల్లి రమణారెడ్డి, శ్రీగిరి రంగారావు,చింతల లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్,మామిడి అనిల్ కుమార్,గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి,రాములు యాదవ్,ఎలుక రాజు,పోతుగంటి శ్రీనివాస్,నాంపెల్లి తిరుపతి,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,కొమ్మెర రవీందర్ రెడ్డి, బొడ్డు సునిల్,దుర్గం తిరుపతి, పొన్నాల సంపత్,కె.లింగారెడ్డి, మధుకర్ రెడ్డి,మొలంగూరి సదానందం,జనగాం రాజయ్య పాల్గొన్నారు.



ఆలయ అభివృద్ధికి రూ.1,00,016 విరాళం

వేములవాడ, ఏప్రిల్ 23, (వాయిస్ టుడే); శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి కి మరియు విస్తరణకై నీలారపు పద్మజ – శివకుమార్ దంపతులు, చింతల్, హెచ్ఎంటీ, హైదరాబాద్ నివాసులు రూ.1,00,016/-లను విరాళం గా అందజేశారు. ఏఈఓ జి. శ్రావణ్ కుమార్ అందజేశారు.

కార్మికుల సమ్మెలో టీఆర్పీ నాయకుల అరెస్ట్

ఉధృతంగా కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె

అనుభవం లేని ముఖ్యమంత్రిని ఎన్నుకున్నందుకు

ప్రమాదాలు జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి

అక్రమ అరెస్టులు కొనసాగిస్తే ప్రజలతో పెద్దఎత్తున ఉద్యమిస్తాం

టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా

కరీంనగర్, ఏప్రిల్ 23(వాయిస్ టుడే): ఆర్టీసీ కార్మికులు వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లాలో ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా,జిల్లా అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ పార్టీ నాయకులతో కలిసి సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ నిత్యం ప్రజలకు సేవలందిస్తూ,ప్రభుత్వ అధికారులను సమయానికి విధులకు చేరవేస్తూ ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటని విమర్శించారు.ప్రభుత్వాలు నిర్వహించే సభలు సమావేశాలు విజయవంతం కావాలన్న ఆర్టీసీ కార్మికులే ప్రజలను తరలించారని గుర్తుచేశారు.గత ప్రభుత్వ వైఖరిని ఎండగట్టి నూతన ప్రభుత్వం ఏర్పడడానికి కీలక పాత్ర ఆర్టీసీ కార్మికులదని అన్నారు.అనుభవం లేని ముఖ్యమంత్రిని ప్రజలు ఎన్నుకున్నందున కార్మికులు సమ్మె బాట పట్టగా అనుభవం లేని డ్రైవర్లను పెట్టి ప్రభుత్వం బస్సులు నడిపించడం దుర్మార్గమని అన్నారు. సమ్మెల బాట పట్టిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని సభలలో సీఎం చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.ప్రభుత్వం నిజమైన ప్రజాపాలన కొనసాగిస్తే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.కొంత మంది ఆర్టీసీ సంఘాల అనుబంధ సంఘాల వారు ఆర్టీసీ సమ్మెలో పాల్గొని ప్రభుత్వానికి ప్రభుత్వాన్ని నడిపించే ఈ నాయకత్వానికి జేజేలు కొట్టడం,జిందాబాద్ లు పలకడం మూర్ఖత్వమని అలాంటి వారితో కార్మికులకు నష్టం కలుగుతోందని, వారు సమ్మెకు దూరంగా ఉంటే మంచిదని చెప్పుకొచ్చారు.ఆపదలో ఉన్న ఆర్టీసీ కార్మికులకు మద్దతు తెలిపితే అక్రమంగా టీఆర్పీ పార్టీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంతవరకు సరైనది పోలీసులను ప్రశ్నించారు.కార్మికుల న్యాయమైన పోరాటానికి మద్దతు ఇవ్వడం,వారి పక్షాన నిలబడడం నేరమా అని మండిపడ్డారు.ప్రజల సమస్యలు వినాల్సిన పోలీసులు, ప్రజల గొంతు అణచివేయడం సరైనదేనాని విమర్శించారు.కార్మికుల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వం, వారిని పోలీసులతో భయపెట్టడం ఎందుకని నిలదీశారు.అక్రమ అరెస్టుల ద్వారా పోలీసులు ప్రజల హక్కులను హరించడమే కాకుండా, కార్మికుల న్యాయమైన డిమాండ్లను అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారని స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ అక్రమ అరెస్టులను ఆపివేసి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, అరెస్టులు కొనసాగితే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని,పోలీసులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా,జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ,జిల్లా ఉపాధ్యక్షులు సురేష్,మైనార్టీ ప్రెసిడెంట్ వాజిద్,ప్రధాన కార్యదర్శి అంకుష్,టౌన్ ప్రధాన కార్యదర్శి రమేష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మహబూబ్ అలీ,టౌన్ మహిళా అధ్యక్షురాలు జింక లావణ్య,కొత్తపల్లి మండల మహిళా అధ్యక్షురాలు ఓర్సు విమల, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు శివరాత్రి మోహన్, ప్రధాన కార్యదర్శి దురుశెట్టి చందు పాల్గొన్నారు.

పెండింగ్ పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించాలి

కొత్త పనులకు అంచనాలు తయారు చేయండి

ఇంజనీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం

తిమ్మాపూర్,ఏప్రిల్ 23(వాయిస్ టుడే): పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయించి కొత్త పనులకు అంచనాలు తయారు చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ఎల్.ఎం.డీ కాలనీలో ప్రజాభవన్ లో పంచాయతీరాజ్ మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి ప్రజా భవన్ కార్యాలయంలో పంచాయతీరాజ్ అధికారులతో మానకొండూర్ నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ప్రగతిపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాలకు సంబంధించి మండలాల వారీగా పనుల ప్రగతిని ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆయా మండలాల్లో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు.అంతే కాకుండా ఆయా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.పనులు పూర్తికాక అసంపూర్తిగా ఉండటం వల్ల ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ప్రజల్లో అపోహలకు ఆస్కారం కలిగించినట్టు అవుతుందన్నారు. అందుకే అసంపూర్తి పనులను సత్వరమే పూర్తి చేయించాల్సిన బాధ్యత ఇంజనీరింగ్ అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్త పనులకు సంబంధించి అంచనాలతో కూడిన ప్రణాళికలు కూడా తయారు చేయాలని ఆయన కోరారు.అలాగే గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్, జిల్లా పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజినీర్ బి.గిరీష్ బాబు, కార్యనిర్వాహక ఇంజినీర్ ఎం.ఏ రహమాన్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు ఎం.వెంకటాచార్యులు, ఎస్.మంజులభార్గవి, పి.శ్రీనివాస్, కె.రవిప్రసాద్, ఏఈఈలు బి.సింధుజా, ఏ.రాజేష్,ఏఈలు కె.తిరుపతిరెడ్డి, జి.మల్లేశం, ఎం.ప్రవీణ్,కె.వెంకన్న పాల్గొన్నారు.

శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు స్ఫూర్తిదాయకం

జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి

ఖమ్మం, ఏప్రిల్ 23(వాయిస్ టుడే): శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి పేర్కొన్నారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నందు శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశోక్, సోమ శ్రీనివాసరావు, వేముల యాకయ్య, పెద్ది శ్రీనివాస్ , ఎన్. బాలకృష్ణ , బి. విజయ్ కుమార్ , అనిశెట్టి లక్ష్మీనారాయణ , టి. రంగనాథ స్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా లిజిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి మాట్లాడుతూలి శ్రీ భగీరథ మహర్షి విశిష్టతను కొనియాడారు. సమాజ అభివృద్ధి కోసం వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు.

నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమించాలి

ఖమ్మం, ఏప్రిల్ 23(వాయిస్ టుడే) : చికాగో అమరవీరులు చిందించిన రక్తం ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులను మరియు ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని పని స్థల్లాలొ మెరుగైన పరిస్థితులు కావాలని పెట్టుబడి దారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మేడే 1886 సంవత్సరంలో మే 1న శ్రామిక వర్గం కార్మిక వర్గ పోరాటాల దినంగా పాటించాలని టియు సి ఐ ఖమ్మం నగర కార్యదర్శి కే శ్రీనివాస్ పిలుపు ఇవ్వడం జరిగింది. టి యు సి ఐ అనుబంధ కార్మిక సంఘాల జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతన రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. కే శ్రీనివాస్ మాట్లాడుతూ.. మే డే కార్మిక నాయకులు త్యాగాలతో రక్తం తో తడిసిన జెండా ఏ ఎర్రజెండని సుత్తి కోడవలి జెండాని ఆ కార్మిక జెండా పోరాటపలతమే ప్రపంచ వ్యాప్తంగకార్మికుల పోరాటాన్ని అమరత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేడు కార్మిక వర్గంపై ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న పని భారానికి పని గంటల పెంపుకు శ్రమదోపిడికి వ్యతిరేకంగా నేడు కార్మిక వర్గం ఉద్యమించాలని వారు పిలుపునివ్వడం జరిగింది. నరేంద్ర మోడీ తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్స కు వ్యతిరేకంగా కార్మిక వర్గం మేడే అమరవీరుల స్ఫూర్తితో పోరాటాల నిర్వహించాలని ఖమ్మం నగరంలో విస్తృతంగా మేడే కార్యక్రమంలో నిర్వహించాలని అందులో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని టియుసిఐ ఖమ్మం నగర కార్యదర్శికి శ్రీనివాస కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది.

వేసవిలో నగర ప్రజలకు తాగు నీటి సమస్యలు రాకుండా చూడాలి

కరీంనగర్ మేయర్ కొలగానీ శ్రీనివాస్

కరీంనగర్, ఏప్రిల్ 23(వాయిస్ టుడే): నగర ప్రజలకు వేసవి కాలం రెండు నెలల పాటు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు,ఆటంకాలు లేకుండా ఇంజనీరింగ్ అధికారులు,లైన్ మెన్, పిట్టర్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశించారు.కరీంనగర్ నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరాలో భాగంగా కోర్టు రిజర్వాయర్ లో హైలెవల్ నీటి సరఫరా డివిజన్ల కార్పొరేటర్లు,ఇంజనీరింగ్ అధికారులు,సిబ్బందితో మేయర్ కొలగాని శ్రీనివాస్,కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.హైలెవల్ నీటి సరఫరాలో తరుచుగా తలెత్తున్న త్రాగు నీటి సమస్యలు, ప్రజల ఇబ్బందులు,వాటి పరిష్కారం,నీటి సరఫరా సమయపాలన, లీకేజీల నివారణ,తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పలువురు కార్పొరేటర్లు నీటి సరఫరా లో ప్రజల ఇబ్బందులు,సమస్యలను మేయర్, కమీషనర్ దృష్టికి తెచ్చారు. నీటి సరఫరాను మెరుగు పరిచి భవిష్యత్తులో తీస్కోవాల్సిన చర్యల పై పలువురు కార్పొరేటర్లు సలహాలు చేశారు.కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా మేయర్,కమీషనర్ స్పందించి వెంటనే వాటి పరిష్కార మార్గాలపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చిస్తూ దిశానిర్దేశం చేశారు.నీటి సరఫరా సమస్యల పరిష్కారం పై అధికారులు, సిబ్బందికి సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరాపై ఇంజనీరింగ్ అధికారులు,సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.త్రాగు నీటి సరఫరా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రెండు నెలలు త్రాగునీటి సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలన్నారు.పాలకవర్గ సభ్యులు సమావేశంలో దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తూ ప్రజలకు జవాబు దారితనంతో పని చేయాలన్నారు.వర్షాలు పడే వరకు త్రాగు నీటి లో ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించి సప్లై లో అంతరాయం లేకుండ సమయం ప్రకారం నీటి సరఫరా చేయాలని సూచించారు.ఈ సమావేశంలో కార్పోరేటర్లు, ప్రవీణ్ రావు,అంజన్ కుమార్, గంట శ్రీనివాస్, బండ రమణారెడ్డి, ఓంటెల సత్యనారాయణ రెడ్డి,వరాల నర్సింగం, గుగ్గిళ్ల జయశ్రీ, రమేష్, బుచ్చిరెడ్డి, సరిల్ల ప్రసాద్, గాజ శివరాం, ఎన్నం ప్రకాష్,పెద్దపల్లి జితేందర్, ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్,డీఈలు, ఏఏఈలు,లైన్ మెన్ పిట్టర్లు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

చార్‌ధామ్ యాత్ర -- యాత్రికుల కోసం ఆరోగ్య సలహాలు మార్గదర్శకాలు

జిల్లా ఆరోగ్యశాఖ అధికారి

ఖమ్మం ఏప్రిల్ 23 (వాయిస్ టుడే): ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్ర (యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్) సముద్ర మట్టానికి 2700 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న హిమాలయ పర్వత ప్రాంతాలలో జరుగుతుంది. విపరీతమైన చలి, తక్కువ ఆక్సిజన్, గాలి పీడనం తక్కువగా ఉండటం వల్ల యాత్రికులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. యాత్రికుల సౌకర్యార్థం ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆరోగ్య శాఖ జారీ చేసిన ముఖ్యమైన సూచనలు ఇక్కడ ఉన్నాయి:

సురక్షితమైన ప్రయాణం కోసం ప్రణాళిక , సన్నద్ధత, వస్తువుల సేకరణ, అనే మూడు సూత్రాలను పాటించాలి. వాతావరణానికి అలవాటు పడటానికి కనీసం 7 రోజుల పాటు యాత్రను ప్లాన్ చేసుకోండి. ప్రయాణంలో ప్రతి 2 గంటలకు ఒకసారి 5-10 నిమిషాల విరామం తీసుకోండి. యాత్రకు కనీసం ఒక నెల ముందు నుండి ప్రతిరోజూ 20-30 నిమిషాల నడక, 5-10 నిమిషాల శ్వాస వ్యాయామాలు అలవాటు చేసుకోండి.

55 ఏళ్లు పైబడిన వారు లేదా గుండె జబ్బులు, ఆస్తమా, రక్తపోటు (బీపీ), మధుమేహం (రాబస్టుతీ) ఉన్నవారు యాత్రకు ముందు తప్పనిసరిగా వైద్య పరీక్షలు

చేయించుకోవాలి. మీ డాక్టర్ అనుమతి ఇస్తేనే యాత్ర ప్రారంభించండి. వస్తువుల సేకరణ: వెచ్చని ఉన్ని దుస్తులు, రెయిన్ కోట్లు, పల్స్ ఆక్సిమీటర్ మరియు థర్మామీటర్ వెంట ఉంచుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తమ మందులు, డాక్టర్ ఫోన్ నంబర్‌ను దగ్గర ఉంచుకోవాలి.

యాత్ర సమయంలో పాటించవలసిన నియమాలు

ఆరోగ్య కేంద్రాలు:లి యాత్ర మార్గంలో మెడికల్ రిలీఫ్ పోస్ట్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు అందుబాటులో ఉన్నాయి. ఏదైనా అత్యవసర పరిస్థితిలో 104 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయండి.

అలవాట్లు: యాత్రలో ధూమపానం, మద్యం, కెఫిన్ కలిగిన పానీయాలు, నిద్ర మాత్రలు తీసుకోవద్దు.

ఆహారం, నీరు: రోజుకు కనీసం 2 లీటర్ల నీరు త్రాగాలి, పోషకమైన ఆహారంతీసుకోవాలి.

జాగ్రత్త వహించాల్సిన లక్షణాలు: ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నిరంతర దగ్గు, మైకము, వాంతులు లేదా శరీరంలో ఒక వైపు తిమ్మిరి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందండి.

ప్రత్యేక సూచనలు మరియు హెచ్చరికలు: హై ఆల్టిట్యూడ్ అనారోగ్యం: ఎత్తు పెరిగే కొద్దీ ఆక్సిజన్ స్థాయిలు తగ్గుతాయి (సుమారు 17.9% నుండి 18.6% వరకు). దీనివల్ల తలనొప్పి, వికారం వంటి లక్షణాలు (ఎ.ఎమ్.ఎస్.) తలెత్తవచ్చు.

ముప్పు ఉన్నవారు: గర్భిణీ స్త్రీలు, అధిక శరీర బరువు (బి.ఎం.ఐ.30) ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

డ్రైవర్లకు సూచనలు: పర్వత ప్రాంతాలలో వాహనం నడిపేటప్పుడు తగిన విశ్రాంతి తీసుకోవాలి. మద్యం సేవించకూడదు, లోయల వద్ద న్యూట్రల్ గేర్ వాడకూడదు. సకాలంలో తీసుకునే తక్షణ జాగ్రత్తలు మీ ప్రాణాన్ని కాపాడుతాయి. సురక్షితమైన, ఆరోగ్యకరమైన చార్‌ధామ్ యాత్రను పూర్తి చేయాలని కోరుకుంటున్నాము.

'రఘురాం' సంకల్పం.. పల్లెల్లో వికాసం

రూ.8.50 కోట్లతో గ్రామాల రూపురేఖల మార్పునకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కృషి

ఖమ్మం, ఏప్రిల్ 23 (వాయిస్ టుడే): జిల్లాలో పల్లె సీమలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ (MGNREGS) 2025-26 నిధుల ద్వారా జిల్లా వ్యాప్తంగా మౌలిక వసతుల కోసం విశేష కృషి చేస్తున్నారు. రూ.8.50 కోట్ల భారీ అంచనా వ్యయంతో 199 పనులకు శ్రీకారం చుట్టి, తనదైన ముద్ర వేస్తున్నారు.

సింగరేణి మండలానికి సింహభాగం

ఈ నిధుల కేటాయింపులో ఎంపీ రఘురాం రెడ్డి సింగరేణి (కారేపల్లి) మండలానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చారు. జిల్లాలోనే అత్యధికంగా ఈ ఒక్క మండలానికే రూ.152.50 లక్షల నిధులను కేటాయించారు. ఇక్కడ మొత్తం 34 అభివృద్ధి పనులను చేపట్టడం ద్వారా మండలంలోని గ్రామాల రూపురేఖలను మార్చేందుకు ఆయన భారీగా నిధులు వెచ్చించారు.

మండలాల వారీగా నిధులు, పనుల వివరాలు ఇలా..

జిల్లాలోని అన్ని మండలాల అభివృద్ధికి సమానంగా నిధులు పంపిణీ చేస్తూ ఎంపీ చొరవ చూపారు. తల్లాడ మండలానికి రూ.95 లక్షలు (23 పనులు), బోనకల్ మండలానికి రూ.78.50 లక్షలు (18 పనులు), కల్లూరుకు రూ.58.50 లక్షలు (15 పనులు), ముదిగొండకు రూ.53.50 లక్షలు (12 పనులు), చింతకాని మండలానికి రూ.50 లక్షలు (13 పనులు) మంజూరు చేశారు. అలాగే రఘునాధపాలెం మండలానికి రూ.42 లక్షలు (9 పనులు), వైరాకు రూ.40.50 లక్షలు (11 పనులు), కొణిజర్లకు రూ.35 లక్షలు (10 పనులు), మధిరకు రూ.22.50 లక్షలు (6 పనులు), సత్తుపల్లికి రూ.22 లక్షలు (7 పనులు) కేటాయించారు. వీటితో పాటు ఎన్కూరుకు రూ.16 లక్షలు (4 పనులు), వేంసూరుకు రూ.15 లక్షలు (4 పనులు), తిరుమలాయపాలెం మండలానికి రూ.13 లక్షలు (3 పనులు), ఎర్రుపాలెంకు రూ.12.50 లక్షలు (3 పనులు), ఖమ్మం రూరల్‌కు రూ.10 లక్షలు (2 పనులు), పెనుబల్లి మండలానికి రూ.9.50 లక్షల (2 పనులు) నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు.

రూ. 1.50 కోట్లతో పాలేరు నియోజకవర్గంలో..

ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు సంబంధించి రూ.1,00,50,000నిధులతో మాలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టగా..అభివృద్ధి పనులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయి.

నిరంతరం పర్యవేక్షించాలంటూ.. ఉన్నతాధికారులకు ఎంపీ ఆదేశాలు

మంజూరైన 199 పనుల్లో ఇప్పటికే 157 పనులకు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యింది. ప్రస్తుతం 43 పనులు శరవేగంగా పురోగతిలో ఉండగా, 51 పనులు ఇప్పటికే పూర్తి కావచ్చాయి. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, నిర్దేశిత గడువులోగా వంద శాతం పనులు పూర్తి కావాలని ఎంపీ రఘురాం రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పనిని ఆయన వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తుండటంతో పల్లెల్లో ప్రగతి పరుగులు పెడుతోంది. ఎంపీ ప్రత్యేక కృషి పట్ల సర్పంచ్ లు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అస్తవ్యస్తంగా కేకే కమిటీ యొక్క విధి విధానాలు

సెక్రటేరియట్ ముట్టడి ఫలితమే కేకే కమిటీ నిర్మాణం

రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు

ఖమ్మం , ఏప్రిల్ 23 (వాయిస్ టుడే): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం ఫలితమే ఈ కేకే కమిటీ నిర్మాణం . కేకే కమిటీ యొక్క విధి విధానాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని కొంతమందికి ప్రోత్సాహంగా మరి కొందరికి మానసిక క్షోభ గురి చేసే విధంగా ఉందని ఆ కమిటీకి కాలపరిమితి , చట్టబద్దత ఉండాలని కమిటీని గుర్తించే విధానం కూడా ఏ బి సి గా గుర్తించి ఏ క్యాటగిరిలో సకల సమ్మే ఉద్యమంలో పాల్గొన్న వారిలో వికలాంగులు , ఉద్యమకారులు ఉండాలి , బి క్యాటగిరిలో జైలు జీవితం అనుభవించిన వాళ్లు , కేసులు ఉన్నా వాళ్లు , సి క్యాటగిరిలో బైండెవరు కేసులు , ఉద్యమ సంఘం నాయకులు , ఫోటో వీడియో క్లిప్పింగులు , ఆడియో వీడియో క్లిప్పింగులు బట్టి గుర్తించి జీవో రిలీజ్ చేయాలి . ఉద్యమకారులు అందరికి న్యాయం చెయ్యాలి . ఏసి రూములలో కూర్చుని మాట్లాడుకోవడం కాదు డైరెక్ట్ గా ఉద్యమ నేతలు దగ్గరికి వెళ్లి అభిప్రాయ సేకరణ చేసి నికాసమైన ఉద్యమకారులను గుర్తించి వారికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి . తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఐడెంటి కార్డు , ప్రతినెల స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్నట్లు 25 వేల పెన్షన్ , 250 గజాల స్థలం ఇంటి నిర్మాణం కోసం పది లక్షలు మరియు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి . ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులకు 5% వారికి లేకపోతే వారి కుటుంబాలకు రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ , ఖమ్మం జిల్లా కమిటీ , నియోజకవర్గ కమిటీ లు వేశారు . ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు గుంతేటి వీరభద్రం , వైస్ చైర్మన్ బచ్చల పద్మాచారి , వర్కింగ్ చైర్మన్ బత్తినీ మధు గౌడ్ , కోఆర్డినేటర్ గా కోడిరెక్కఉమాశంకర్ ,కో చైర్మన్ గా లింగన బోయిన సతీష్ ,బాలిని భాస్కర్ రెడ్డి , బొబ్బిలి భరత్ చంద్ర , బురాన్ , ఆసిఫ్ , మోత్కురి వెంకటాచారి , గాజుల రవి కుమార్ , కామన అనంత లక్ష్మి , నల్ల స్వరూప రెడ్డి , కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో ప్రజల ముంగిటకే 'ప్రజా దర్బార్'

ఈ నెల 25 నుంచి నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి

ఒకే వేదికపైకి అధికార యంత్రాంగం.. క్షేత్రస్థాయిలోనే సమస్యలకు చెక్ పెట్టేలా వ్యూహం

కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలకు స్వస్తి

ఖమ్మం , ఏప్రిల్ 23 (వాయిస్ టుడే): "ప్రభుత్వం అంటే ప్రజల కోసం.. ప్రజల వద్దకే పాలన" అనే ఇందిరమ్మ రాజ్యపు ఆశయాన్ని నిజం చేస్తూ పాలేరు నియోజకవర్గంలో సరికొత్త ప్రజా పాలన శకానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శ్రీకారం చుట్టారు. సామాన్యులు తమ చిన్న చిన్న సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే పని లేకుండా, అధికారులందరినీ ప్రజల ముంగిట నిలబెట్టేలా క్షేత్రస్థాయిలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ మొదలుకొని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒకే వేదికపైకి రానున్నారు. రెవెన్యూ, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల విజ్ఞప్తులు, కొత్త రేషన్ కార్డులు, స్థానిక మౌలిక సదుపాయాల వరకు.. ఏ రకమైన సమస్యకైనా తక్షణ పరిష్కారమే ధ్యేయంగా మంత్రి ఈ వేదికను తీర్చిదిద్దారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పర్యవేక్షించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం విశేషం.

రాయిగూడెం, సుబ్లేడులో తొలి అడుగు..

ఈ నెల 25వ తేదీ శనివారం రెండు ప్రధాన కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.నేలకొండపల్లి మండలం రాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తొలి దర్బార్ జరుగుతుంది. ఈ కేంద్రానికి రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పల నరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తమ సమస్యలతో హాజరుకావచ్చు.లిమధ్యాహ్నం 3:30 నుండి తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 3:30 గంటల నుండి రాత్రి 7:30 వరకు రెండో వేదిక సిద్ధమైంది. ఈ కేంద్రానికి సుబ్లేడు, లక్ష్మీదేవిపల్లి తండా, రఘునాధపాలెం, హస్నాబాద్, ఇస్లావత్ తండా, మహమ్మదాపురం, మేకల తండా, మేడిదపల్లి, చంద్రు తండా, జోగులపాడు, పాతర్లపాడు, గోల్ తండా, జల్లెపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తరలిరానున్నారు. "తన నియోజకవర్గంలో ఏ ఒక్క పౌరుడు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగకూడదనే ఆకాంక్షతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను" అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అధికారులందరూ పూర్తి సమాచారంతో క్షేత్రస్థాయికి రావాలని ఆయన ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం, ఏప్రిల్ 23 (వాయిస్ టుడే): టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సమ్మె నేపథ్యంలో నగరంలోని బైపాస్ రోడ్డులో గల ఆర్టీసీ నూతన బస్టాండ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. స్థానిక పరిస్థితులపై ఖమ్మం డిపో మేనేజర్ వీ. శివప్రసాద్ తో మాట్లాడారు. లిబందోబస్త్ లో వున్న పోలీస్, అధికారులు సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.లి ఆర్టీసీ జేఏసీ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రైవేట్ డ్రైవర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పూర్తిస్థాయిలో పోలీస్ రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా రవాణా వ్యవస్థకు (బస్సులు) ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం, ఆటంకాలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తిని ఆదేశించారు.

"త్రివేణి" విద్యార్థుల విజయ దుందుభి

ఖమ్మం ఏప్రిల్ 23 (వాయిస్ టుడే): ఖమ్మం పట్టణంలోని త్రివేణి పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినీ విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ ఆర్ ఎఫ్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయిలో పలు ర్యాంకులను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు.ర్యాంకు సాధించిన వారిలో పదవ తరగతికి చెందిన దేవి వెంకట సాయి, 9వ తరగతి చెందిన అఖిల్, ఎనిమిదవ తరగతికి చెందిన లావణ్య శ్రీ, ఏడవ తరగతికి చెందిన కృష్ణ తేజ, ఐదో తరగతి చెందిన నందన్ మూడో తరగతి చెందిన కనిష్క, షోహత లను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ఇలాంటి టాలెంట్ టెస్టులలో ఎప్పుడు ముందుంటారని , మా విద్యార్థులు ర్యాంకర్లే కాదు సుగుణాల బ్యాంకర్లు అని కొనియాడారు. ర్యాంకులు సాధించిన విద్యార్థి విద్యార్థులను ఈనెల 29వ తారీకున, మాదాపూర్ హైదరాబాద్ లో శిల్ప కళావేదిక నందు సన్మానించనున్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభ పట్ల హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తూ, ఈ ర్యాంకుల సాధనకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని, మరియూ యాజమాన్యాన్ని కొనియాడారు.ఇట్టి సమావేశంలో సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్,అధ్యాపక బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి: పి శోభ డిమాండ్

ఖమ్మం, ఏప్రిల్ 23 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేయటం వలన గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ కార్మికులు నిర్వాదిక సమ్మె చేస్తున్నారు .దానిని ప్రభుత్వం పరిగణములకు తీసుకొని వారి న్యాయమైన కోరికలను సత్వరమే నెరవేర్చాలని ఖమ్మం ఖమ్మం నగర కార్యదర్శి పి శోభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది .సత్వరమే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించలని కార్మికులకు సమ్మె కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని వారు అన్నారు. అలాగే ఆర్టీసీ కార్మికుల వివిధ డిపోలలో ఆత్మహత్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా చూస్తూ ఇంతవరకు వారి సమస్యల పట్ల ఎలాంటి చర్చలు జరపకపోవడం కొన్ని సమస్యలే పరిష్కారం చేస్తామని మొండి వైఖరి వహించటం సరైనది కాదు అని అన్నారూ. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ప్రతినిధులతోచర్చించి వారి సమస్యలను సత్వర పరిష్కరించాలని లేనియడలో ప్రజల్ని ప్రజాస్వామిక వాదులను కలుపుకొని ప్రజాపోరాటం నిర్వహిస్తారని వారి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

నానబెట్టిన బాదం ఆరోగ్యానికి అత్యంత మేలు

ఖమ్మం, ఏప్రిల్ 23 (వాయిస్ టుడే): శరీర ఆరోగ్యానికి అత్యంత మేలుచేసే డ్రైఫ్రూట్స్‌లో బాదం గింజలు కూడా ఉన్నాయి. వీటిని చిన్న పరిమాణంలో తీసుకున్నా శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందిస్తాయి.వీటిలో ప్రోటీన్, ఫైబర్,ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ జు,మ్యాగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అయితే బాదం గింజలను పచ్చిగా కాకుండా నానబెట్టి తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.లి ఇలా 30 రోజుల పాటు నానబెట్టిన బాదం గింజలను తినడం వల్ల ఏం జరుగుతుందంటే.. 30 రోజుల పాటు నానబెట్టిన బాదం గింజలు తినడం ఒక చిన్న అలవాటే. కానీ ఇది ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపిస్తుంది. బాదం గింజల్లో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ జు, ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా ఉంటాయి. వీటిని నానబెట్టి తినడం వల్ల వాటిలోని పోషకాలు శరీరానికి సులభంగా అందుతాయి. ఇలా బాదం గింజలను తినడం వల్ల జీర్ణక్రియ సక్రమంగా పనిచేస్తుంది. పొడి బాదం కంటే నానబెట్టిన బాదం తేలికగా జీర్ణమవుతుంది. నానబెట్టిన తర్వాత దాని తొక్క తీసి తింటే మరింత ప్రయోజనం ఉంటుంది. దీంతో కడుపు సమస్యలు తగ్గి, గట్ హెల్త్ మెరుగుపడుతుంది. మేధస్సు, జ్ఞాపకశక్తి పెరగడంలో కూడా బాదం గింజలు కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ఉదయం ఖాళీ కడుపుతో బాదం తినాలని నిపుణులు సూచిస్తారు. దీర్ఘకాలంగా తింటే బ్రెయిన్ ఫంక్షన్ మెరుగుపడి, ఫోకస్ పెరుగుతుంది. బరువు నియంత్రణలో కూడా బాదం సహాయపడుతుంది.లి ఇందులో ఉన్న మంచి కొవ్వులు, ఫైబర్ వల్ల ఎక్కువసేపు ఆకలి అనిపించదు. దీంతో అనవసరంగా తినే అలవాటు తగ్గుతుంది. లిఇది పరోక్షంగా ఊబకాయం ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. హృదయ ఆరోగ్యానికి కూడా బాదం చాలా మంచిది. లిఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. రక్తప్రసరణ కూడా మెరుగుపడుతుంది. చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా బాదం ఎంతో ఉపయోగకరం. విటమిన్ జు అధికంగా ఉండటం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. అలాగే జుట్టు బలంగా, మెరుస్తూ ఉండేందుకు సహాయపడుతుంది.లి అయితే రోజుకు 4 నుంచి 6 బాదం గింజలు మాత్రమే తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అధికంగా తీసుకుంటే క్యాలరీలు ఎక్కువై బరువు పెరిగే అవకాశం ఉంటుంది.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**